teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 377 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | మంగళవారం | 21 మే 2024 | పేజీలు : 08 | వెల 5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

### ఈ నెల 29, 30 తేదీలలో మేడారంలో
## అమ్మవార్ల దర్శనం నిలిపివేత
### సమస్యలు పరిష్కరించలేదని పూజారుల తీర్మానం



మేడారం, మే 20 (తీన్మార్ న్యూస్): ఈ నెల 29, 30 తేదీలలో మేడారంలో సమ్మక్క, సారలమ్మ,అమ్మవార్ల దర్శనం నిలిపివేస్తున్నట్టు పూజారులు చెప్పారు. ఆదివారం అమ్మవార్ల గద్దెల ప్రాంగణంలో పూజాలు, వాటాదారులు సమావేశం అయ్యారు. వరంగల్‌లోని మేడారం సమ్మక్క, సారలమ్మ కార్యాలయాన్ని ఖాళీ చేయించి తమ ఆధీనంలోకి తీసుకునేందుకు భద్రకాళి దేవస్థాన పూజారులు, మంత్రులు, ఎమ్మెల్యేల ద్వారా దేవాదాయశాఖ అధికారులపై ఒత్తడి తెస్తున్నారని పూజారులు

మిగతా 2 లో





## ఫేమస్ వెనుక
# చేదు నిజం..

ప్రతీ మనిషి ఆరోగ్యంగా బ్రతకాలంటే కావాల్సింది పౌష్టిక ఆహారంమే ప్రధానం. మారుతున్న కళానుగుణంగా పద్ధతులు.. ఆహార అలవాట్లు కూడా మారుతూనే వస్తున్నాయి. దీనికి ప్రధాన కారణంగా ఎప్పటికప్పుడు తయారవుతున్న కొత్త ఆహార పదార్థాలు.. నోరూరించే రంగు రంగుల పదార్థాలు.. ఆకలి తీర్చుకోడానికి అప్పటికప్పడు వసతులు.. రుచి లాంటి పరిస్థితులే కారణం. ఐతే ఇక్కడ మనం చూసే ఏది కూడా వస్తావ.. సాంప్రదాయ బద్దంగా ఉండదనేది సంత్యం. అంతే కాక నాణ్యత ఉంటుంది అనేది మరో సందేహం. ఇలాంటి పరిస్థితుల్లల్లో ఏది తినాలి.. ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలి అనే సందేహాలు తలెత్తక మానవు. ఇలాంటి పరిస్థితులను అదిగమించడానికే ఉంది ఫుడ్ సేఫ్టీ శాఖ. మేము ఫేమస్.. మేము నికార్స్.. మాదగ్గర ఉంది టేస్ట్ ఫుడ్.. మేమే నెంబర్ వన్ అనే ఆహార సప్లై చేసే కొన్ని పేరు మోసిన సంస్థల్లో ఇటీవల ఫుడ్ సేఫ్టీ అధికారులు దాడులు నిర్వహించడం జరిగింది. ఈ సంఘటనల్లో విస్తుపోయే నిజాలు.. ఆహార ప్రియులకు షాకింగ్ లు వెలుగు చూశాయి.

### ఫేమస్ రెస్టారెంట్ అంటూ పడిపోయే జనాలకు షాకింగ్ నిజాలు

ఫేమస్ రెస్టారెంట్లపై ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలతో వెలుగులోకి

భారీగా కల్తీ పదార్థాలు ఉన్నట్టు గుర్తించిన అధికారులు



హైదరాబాద్, మే 20 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్‌లో ఫేమస్ రెస్టారెంట్ రాయలసీమ రుచులపై తెలంగాణ ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీ చేశారు. భారీగా కల్తీ పదార్థాలు ఉన్నట్టు గుర్తించారు. మైదా పిండిపై పురుగులు భారీగా ఉండటాన్ని చూసి 20 కేజీల మైదా పిండిని అధికారులు సీజ్ చేశారు. పక్కనే ఉన్న పెద్ద డబ్బాను తెరిచి చూశారు. అందులో ఉన్న రెండు కేజీల చింతపండుపై పురుగులు పడి ఉండటాన్ని గుర్తించారు. దీంతో రెండు కేజీల చింతపండును సైతం అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వీటితోపాటు ఫ్రిజర్‌లో ఉన్న పాల ప్యాకెట్లను పరిశీలించారు. వీటిపై డేట్ ఎక్సపెయిరీ అయినట్టు గుర్తించారు. హైదరాబాద్‌లోని

మిగతా 2 లో

# ముగిసిన తెలంగాణ మంత్రివర్గ సమావేశం

### అంక్షలతో కూడిన అనుమతి కారణంగా కీలకమైన అంశాలపైనే చర్చ



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన తెలంగాణ మంత్రివర్గ సమావేశం ముగిసింది. సచివాలయంలో సోమవారం మధ్యాహ్నం మొదలైన క్యాబినెట్ భేటీ దాదాపు మూడున్నర గంటల పాటు సాగింది. ఈసీ కేబినెట్ భేటీకి అంక్షలతో కూడిన అనుమతి ఇవ్వడంతో కేవలం అత్యవసర అంశాలతో పాటు కీలకమైన విషయాలపై మాత్రమే చర్చించారు.

హైదరాబాద్, మే 20 (తీన్మార్ న్యూస్): జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడంతో పాటు ఈ వేడుకలకు కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీని ఆహ్వానించాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. ధాన్యం కొనుగోళ్లపై డిస్కస్ చేసిన కేబినెట్ వరి కొనుగోళ్ల బాధ్యత పూర్తిగా కలెక్టర్లదేనని స్పష్టం చేసింది. ఏ రైతుకు నష్టం జరగకుండా చివరి గింజ వరకు కొనాలని అధికారులకు జారీ చేశారు. ఇక, లోక్ సభ ఎన్నికల కోడ్ నేపథ్యంలో రైతులకు రూ.2 లక్షల రైతు రుణమాఫీ, రాష్ట్ర విజభన అంశాలపై కేబినెట్ భేటీలో చర్చించవద్దని ఎన్నికల కమిషన్ ఆదేశించడంతో దీనిపై డిస్కషన్ జరగలేదు.

## చేసినపనులను చెప్పుకోలేకపోయాం.. తప్పంతా మాదే


### తత్ఫలితమే అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయామ్

### ఇల్లందులో పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో కేటీఆర్ వాఖ్యలు



ఇల్లందు, మే 20 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో ఏర్పడ్డ రేవంత్ ప్రభుత్వం రాష్ట్రంలో అదానీకి తలుపులు తెరిచిందన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. ప్రభుత్వ కంపెనీలను ప్రైవేటీకరణ చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఇల్లందులో పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు కేటీఆర్. కాంగ్రెస్ సర్కార్ ఇప్పటివరకు ఒక్క

మిగతా 2 లో



## జూన్ 8న చేప ప్రసాదం

### చేప ప్రసాదం పంపిణీపై బత్తిని కుటుంబం కీలక ప్రకటన

ఈ ఏడాది చేప ప్రసాదం పంపిణీపై బత్తిని కుటుంబ సభ్యులు కీలక ప్రకటన చేశారు. జూన్ 8న శనివారం ఉదయం 11 గంటలకు మృగశిర కార్తె ప్రవేశిస్తుందని ఆ రోజునే చేప ప్రసాదం పంపిణీ చేస్తామని బత్తిని గౌడ్స్ కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ మేరకు సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు.


హైదరాబాద్, మే 20 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో జూన్ 8న ఉదయం 11 గంటల నుంచి జూన్ 9న ఉదయం 11 గంటల వరకూ పంపిణీ ఉంటుందని చెప్పారు. చేప ప్రసాదం కోసం వచ్చే వారి కోసం ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. ఆస్తమా, ఉబ్బసం, దగ్గు వంటి శ్వాస సంబంధిత వ్యాధుల నివారణకు ఏటా దీన్ని పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో బత్తిని అమర్నాథ్ గౌడ్, ఇతర కుటుంబ సభ్యులు, శివశంకర్ గౌడ్, గౌరీశంకర గౌడ్, శివశేఖర్ గౌడ్, సంతోష గౌడ్, మౌళి గౌడ్, రోషన్ గౌడ్

మిగతా 2 లో

## విదేశీ విరాళాల నియంత్రణ చట్టం ఉల్లంఘించిన ఆమ్ ఆద్మీ పార్టీ

### రూ.7.08కోట్ల విదేశీ నిధులు పొందినట్లుగా గుర్తించిన ఈడీ

హెూంమంత్రిత్వశాఖకు ఈడీ వెల్లడి




న్యూ ఢిల్లీ, మే 20 (తీన్మార్ న్యూస్): ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ మరో ముందడుగు వేసింది. దర్యాప్తులో భాగంగా ఆమ్ ఆద్మీ పార్టీ 2014-22 మధ్య రూ.7.08 కోట్ల విదేశీ నిధులు

మిగతా 2 లో

## బాసర ట్రిపుల్ ఐటీ అడ్మిషన్ల నోటిఫికేషన్ కై పదిపాసైన విద్యార్థుల పడిగాపులు

### మెరిట్ విద్యార్థుల తల్లిదండ్రుల్లో ఆందోళన




తెలంగాణ బ్యూరో, మే 20 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ (బాసర ట్రిపుల్ ఐటీ)లో అడ్మిషన్ల కోసం టెన్త్ పాసైన మెరిట్ విద్యార్థులు ఇంకా ఎదురుచూస్తున్నారు. పదో తరగతి పరీక్ష ఫలితాలు విడుదలై

మిగతా 2 లో



### కవిత జ్యూడీషియల్ రిమాండ్‌ను మరోసారి పొడిగింపు

జూన్ 3వ వరకూ పొడిగిస్తూ సీబీఐ కోర్టు ఉత్తర్వులు జారీ

పలుమార్లు కవితకు బెయిల్ రిజెక్ట్

.. వివరాలు 2లో

## కాంగ్రెస్ బోనస్ పెద్ద బోగస్



మరో ఎన్నికల హామీని తుంగలో తొక్కిండ్రు

కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డ సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు

తెలంగాణ బ్యూరో, మే 20 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ బోనస్ పెద్ద బోగస్ అని సర్కారు మరో ఎన్నికల హామీని తుంగలో తొక్కిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపడ్డారు. నిరుద్యోగులకు నెలకు రూ.4వేల భృతి ఇస్తామని హామీ ఇచ్చి, తాము ఆ మాట అనలేదని అసెంబ్లీ సాక్షిగా అబద్ధాలు చెప్పిన కాంగ్రెస్

మిగతా 2 లో




## ఏసీబీకి చిక్కిన మరో మూడు అవినీతి తిమింగలాలు

రైతు నుండి లంచం తీసుకుంటూ కమలాపూర్ తహసీల్దార్..

శంషాబాద్ లో కార్యదర్శి రాధికారెడ్డి, బిల్ కలెక్టర్ బాలరాజు

రాజన్న సిరిసిల్ల జిల్లాలో సీనియర్ అసిస్టెంట్ భాస్కర్ రావు


మూడు చోట్లలో నలుగురు అరెస్ట్

వివరాలు 2 లో..

## ప్రారంభమైన టెట్ సీబీటీ ఆదారిత పరీక్ష

80 సీబీటీ పరీక్షా కేంద్రాల ఏర్పాటు

15 నిమిషాల ముందే గేట్ మూసివేత



తెలంగాణ బ్యూరో, మే 20 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) రాతపరీక్షలు ఆన్లైన్లో కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సీబీటీ) విధానంలో సోమవారం నుంచి ప్రారంభమైనది. వచ్చేనెల రెండో తేదీ వరకు అవి జరుగుతాయి. సోమవారం నుంచి ఈనెల 21, 22, 24, 28, 29 తేదీల్లో

మిగతా 2 లో



### ఆధార్ నెంబర్‌తో పార్సిల్.. డ్రగ్స్ కేసులో శిక్షలంటూ రాంగ్ కాల్స్

రూ.లక్షల్లో సైబర్ నేరగాళ్ళు డబ్బుల డిమాండ్

ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ ప్రజలకు కీలక సూచనలు

.. వివరాలు 2లో

## చేసినపనులను చెప్పుకోలేకపోయాం..
# తప్పంతా మాదే

మొదటి పేజీ తరువాయి

ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వలేదన్నారు. రాష్ట్రానికి ఇప్పుడు ప్రభుత్వ విధానాలను ప్రశ్నించే దమ్మున్న నాయకుడు కావాలన్న కేటీఆర్.. రాకేశ్ రెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపించాలని పిలుపునిచ్చారు కేటీఆర్. ఆరు గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. ఈ ప్రభుత్వ పాలన గురించి 6 నెలల్లోనే ప్రజలకు అర్థమైందన్నారు. బీఆర్ఎస్ హయాంలో 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలిచ్చామని చెప్పారు. చేసినపనులను చెప్పుకోలేకపోవడం వల్లే అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయామన్నారు. తప్పంతా తమదేనన్నారు.

# కవిత జ్యూడీషియల్ రిమాండ్‌ను మరోసారి పొడిగింపు

న్యూ ఢిల్లీ, మే 20 (తీన్మార్ న్యూస్): ఢిల్లీ లిక్కర్ కుంభకోణం కేసులో ఎమ్మెల్సీ కవితకు మరో బిగ్ షాక్ తగిలింది. సీబీఐ కేసులో కవిత జ్యూడీషియల్ రిమాండ్‌ను మరోసారి పొడిగించారు. జూన్ 3వ తేదీ వరకూ పొడిగిస్తూ సోమవారం సీబీఐ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఎమ్మెల్సీ కవిత జ్యుడీషియల్ రిమాండ్ సోమవారంతో ముగిసింది. ఢిల్లీ మద్యం పాలసీ అక్రమాలపై సీబీఐ, ఈడీ నమోదు చేసిన రెండు కేసుల్లోనూ నేటితో రిమాండ్ ముగుస్తోంది. నిజానికి కవిత బెయిల్ కోసం ఆమె తరుపు న్యాయవాదులు చాలా ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికీ పలుమార్లు ఆమెకు బెయిల్ రిజెక్ట్ అయ్యింది. ఈ క్రమంలోనే సోమవారం కవితను అధికారులు కోర్టులో హాజరుపరిచారు. ఈడీ దాఖలు చేసిన చార్జిషీటును నేడు న్యాయస్థానం పరిగణలోకి తీసుకొని విచారించింది. సుదీర్ఘ విచారణ అనంతరం ఆమెకు సీబీఐ, ఈడీ రెండు కేసుల్లో మరో 14 రోజులు జ్యుడీషియల్ రిమాండ్ పొడిగిస్తూ తుది తీర్పు వెల్లడించారు.

# ఆధార్ నెంబర్‌తో పార్సిల్.. డ్రగ్స్ కేసులో శిక్షలంటూ రాంగ్ కాల్స్

హైదరాబాద్, మే 20 (తీన్మార్ న్యూస్): ఫెడెక్స్ కొరియర్ పేరుతో చాలా మందికి కాల్స్ వస్తున్నాయి. ఆధార్ నెంబర్‌తో పార్సిల్ వచ్చిందని అందులో అక్రమంగా రవాణా చేస్తున్న మాదక ద్రవ్యాలు పట్టుబడ్డాయని ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్నారు. డ్రగ్స్ రవాణా కేసులో శిక్షలు కఠినంగా ఉంటాయని కేసుల నుంచి తప్పించుకునేందుకు రూ.లక్షల్లో డబ్బులు సైబర్ నేరగాళ్ళు డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలో ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ ప్రజలకు కీలక సూచనలు చేశారు. ఫెడెక్స్ పార్సిల్స్ పేరుతో వచ్చే మోసపూరిత కాల్స్‌ని నమ్మొద్దని.. పోలీసులమని చెప్పగానే భయపడి డబ్బులు ఇవ్వొద్దని విజ్ఞప్తి చేశారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ,ఏదైనా అనుమానం వచ్చినా మోసపోయినా వెంటనే 1930 నంబర్‌కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలని ఆయన సూచించారు. అయితే, సైబర్ నేరగాళ్ల బారినపడ్డ వారిలో ఎక్కువ మంది విద్యావంతులే ఉన్నారని అన్నారు. సైబర్ నేరగాళ్లు మోసాలకు కొత్త కొత్త వాటిని ఎంచుకుంటున్నారని, ఇంతకు ముందు ఓటీపీ, ఓఎల్ఎక్స్, రెంట్ పేరుతో సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడ్డారన్న ఆయన తాజాగా ఫెడెక్స్ పేరుతో మోసాలకు తెరలేపారని తెలిపారు. తాము పోలీస్‌స్టేషన్ నుంచి మాట్లాడుతున్నామని మీరు పంపిన పార్సిల్‌లో డ్రగ్స్ ఉన్నాయంటూ బెదిరింపులకు పాల్పడుతున్నట్లు వెల్లడించారు.

# విదేశీ విరాళాల నియంత్రణ చట్టం ఉల్లంఘించిన ఆమ్ ఆద్మీ పార్టీ

మొదటి పేజీ తరువాయి

పొందినట్లుగా గుర్తించింది. ఈ మేరకు సోమవారం హోంమంత్రిత్వశాఖకు ఈడీ తెలిపింది. విదేశీ విరాళాల నియంత్రణ చట్టం , ప్రజా ప్రాతినిధ్య చట్టం, ఇండియన్ పీనల్ కోడ్ నిబంధనలను ఆప్ ఉల్లంఘించిందని తెలిపింది. అమెరికా, ఆస్ట్రేలియా, న్యూజిల్యాండ్, సౌదీ అరేబియా, యూఏఈ, కువైట్, ఒమన్ కెనడా సహా వివిధ దేశాల్లో ఉన్న దాతల నుంచి ఆప్ ఈ మొత్తాన్ని స్వీకరించినట్లు ఈడీ వెల్లడించింది. విదేశీ దాతల వివరాలతో పాటు విరాళాలకు సంబంధించిన అనేక వాస్తవాలను ఈప్ దాచిపెట్టిందని ఈడీ ఆరోపించింది. దాతల వివరాలను తప్పుగా ప్రకటించడం, తారుమారు చేయడం ద్వారా ఈ మొత్తాన్ని సేకరించినట్లు పేర్కొంది. ఆప్, పార్టీ నేతలు విదేశీ నిధుల సేకరణలో అనేక అవకతవకలకు పాల్పడినట్లు తన దర్యాప్తుల్లో వెల్లడైందని ఈడీ వెల్లడించింది.

అంతేగాక 2016లో కెనడాలో నిధుల సేకరణ కార్యక్రమంలో సేకరించిన నిధులను, ఆప్ ఎమ్మెల్యే దుర్గేష్ పాఠక్‌తో సహా పలువురు తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసం వాడుకున్నట్లు ఆరోపించింది. అనికేత్ సక్సేనా (ఆప్ ఓవర్సీస్ ఇండియా కోఆర్డినేటర్), కుమార్ విశ్వాస్ (ఒకప్పటి ఆప్ ఓవర్సీస్ ఇండియా కన్వీనర్), కపిల్ భరద్వాజ్ (అప్పటి ఆప్ సభ్యుడు), దుర్గేష్‌తో సహా వివిధ పార్టీ వాలంటీర్లు, కార్యనిర్వాహకుల మధ్య జరిగిన ఇ-మెయిల్‌లలోని విషయాల ద్వారా ఈ విషయాలు బయటపడినట్లు దర్యాప్తు సంస్థ పేర్కొంది. ఇదిలా ఉంటే ఈడీ ఆరోపణలను అరవింద్ కేజ్రీవాల్ నేతృత్వంలోని పార్టీ తోసిపుచ్చింది. ఇది పార్టీ పరువు తీసేందుకు రాజకీయ కుట్ర అని నొక్కి చెప్పింది.

# కాంగ్రెస్ బోనస్ పెద్ద బోగస్

మొదటి పేజీ తరువాయి



ప్రభుత్వం, నేడు వడ్లకు బోనస్ ఇచ్చే విషయంలో పచ్చి అబద్ధాలాడి రైతులను మోసం ఆరోపించారు. రైతులు పండించిన వరి పంటకు క్వింటాకు రూ.500 బోనస్ ఇచ్చి కొనుగోలు చేస్తామని కాంగ్రెస్ ఆరు గ్యారంటీల్లో భాగంగా హామీ ఇచ్చిందని.. తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత మాట మారుతుందని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులు తాము పండించిన పంటను అమ్మకానికి సిద్ధపడి బోనస్ కోసం ఎదురు చూస్తుండగా.. వారందరి ఆశలు అడియాసలు చేస్తూ కేవలం సన్న వడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామని.. అది కూడా వచ్చే సీజన్ నుంచి ఇస్తామని మంత్రులు ప్రకటించడం అత్యంత బాధాకరమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 90శాతం దొడ్డు రకం వడ్లనే పండిస్తారని.. పది శాతం పండే సన్న వడ్లకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉంటుందన్నారు. సన్న వడ్లకు మద్దతు ధరకంటే చాలా అధికంగా మార్కెట్‌లో ధర వస్తుందని తెలిపారు. కానీ, దొడ్డు రకం బియ్యానికే గిట్టుబాటు ధర రాదన్నారు. కాబట్టి బోనస్ ఇవ్వాల్సింది దొడ్డు రకం వడ్లకేనన్నారు. అలా కాకుండా కేవలం సన్న రకాలకే బోనస్ ఇస్తాం.. అదీ వచ్చే సీజన్ నుంచి ఇస్తామనడం రైతులను దగా చేయడమేనన్నారు. తాజాగా మంత్రుల ప్రకటనతో రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల సంక్షేమంపై, వ్యవసాయాభివృద్ధిపై ఏమాత్రం చిత్తశుద్ధి లేదని స్పష్టమైపోయిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అధికారంలోకి రావాలనే దురుద్దేశంతో ఇచ్చినవే తప్ప రైతుల మేలు కోసం చేసే కార్యక్రమాలు కావని తేలిపోయిందన్నారు. ఎకరానికి రూ.15వేల రైతు భరోసా సాయం ఇస్తామని, వ్యవసాయ కూలీలకు రూ.12వేల చొప్పున ఆర్థిక సాయం చేస్తామనే హామీలను కూడా ప్రభుత్వం ఇప్పటి దాకా అమలు చేయని విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రూ.2లక్షల రుణమాఫీ గురించి కూడా వాయిదాలు పెట్టడమే తప్ప నేటి వరకు అమలు చేసింది లేదన్నారు. కేవలం సన్న వడ్లకే బోనస్ ఇస్తామనే ప్రభుత్వ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సీజన్ నుంచే అన్ని రకాల వడ్లకు రూ.500 చొప్పున బోనస్ చెల్లించాలని రైతుల పక్షాన ప్రభుత్వాన్ని కోరుతున్నానన్నారు.

# ఫేమస్ వెనుక చేదు నిజం






మొదటి పేజీ తరువాయి

షాగౌస్ బిర్యానికి మంచి డిమాండ్ ఉంది. అక్కడ కూడా ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీ చేశారు. వీటిలోను నిబంధనలకు విరుద్ధంగా ఆహార పదార్థాలను ఫ్రీజ్‌లో స్టోర్ చేసి ఉండటాన్ని గుర్తించారు. షా గౌస్ హోటల్‌లోని రికార్డ్స్‌ని సైతం అధికారులు పరిశీలించారు. వీటిలోనూ నిబంధనలకు విరుద్ధంగా యాజమాన్యం వ్యవహరించినట్టు అధికారుల తనిఖీల్లో బయటపడింది. పరిశుభ్రతతో పాటు నీటి శుభ్రతపైన అధికారులు అనుమానాలు వ్యక్తం చేశారు. షా గౌస్ హోటల్లో శాంపుల్స్‌ను సేకరించిన అధికారులు లాబ్స్‌కు పంపించారు. ఈ తనిఖీల్లో 168 గోలీ సోడా బాటిల్స్ స్వాధీనం చేసుకున్నారు. ఇది అమ్మడానికి ఎలాంటి అనుమతులు లేవని ఫుడ్ సేఫ్టీ అధికారులు గుర్తించారు. ఇండియన్ వాటితో పాటు డ్రై ఫ్రూట్స్‌పైన ఎలాంటి రేట్లు లేకుండా విక్రయాలు జరుపుతున్నట్లు తనిఖీల్లో వెలుగులోకి వచ్చాయి. రూ.11 వేల రూపాయల విలువైన డ్రై ఫ్రూట్స్‌ను స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. వీటితో పాటు నిబంధనలకు విరుద్ధంగా కొన్ని పరిశుభ్రతకు సంబంధించిన వాటిపై ఫుడ్ సేఫ్టీ అధికారులు కొరడా ఝుళిపించారు. కొద్దిరోజుల క్రితం ఖైరతాబాద్‌లోని కామత్ హోటల్‌పైన తనిఖీలు నిర్వహించిన అధికారులు నూడుల్స్‌తో పాటు టీ పౌడర్ ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. ఇలాంటి మెడికల్ ఫిట్నెస్ సర్టిఫికెట్స్ లేకుండానే ఫుడ్ హ్యాండ్లర్స్ ఉన్నట్టు అధికారులు గుర్తించారు. పక్కనే ఉన్న సుఖ్ సాగర్‌లో సైతం ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీ చేశారు. ఎలాంటి లేబుల్ లేకుండా పుట్టగొడుగులు అమ్ముతున్నట్టు గుర్తించారు. స్పాట్‌లోనే వాటిని బయటపడేశారు. ఇలా హైదరాబాద్ లోని పలు ప్రముఖ రెస్టారెంట్లలో మెరుపుదాడులు నిర్వహించి పలు ఆహార పదార్థాలను సీజ్ చేశారు.



# జూన్ 8న చేప ప్రసాదం

మొదటి పేజీ తరువాయి

పాల్గొన్నారు.

**తరతరాలుగా..**




దాదాపు రెండు శతాబ్దాలుగా తమ కుటుంబం చేప ప్రసాదం పంపిణీ చేస్తున్నట్లు బత్తిని కుటుంబ సభ్యులు తెలిపారు. ఆస్తమా, ఉబ్బసం, దమ్ము, దగ్గు వంటి శ్వాస సంబంధ వ్యాధుల నివారణకు మృగశిరా కార్తె ప్రవేశించిన ఘడియల్లో ఓ పదార్థాన్ని చేప ద్వారా రోగి నోట్లో వేస్తాం. ఈ ప్రసాదాన్ని వ్యాధి తీవ్రతను బట్టి రోగి నాలుగు నుంచి ఐదు సంవత్సరాలు తీసుకుంటే పూర్తిగా నయం అవుతుంది. ఈ సేవ మా కుటుంబ పెద్దలకు 190 ఏళ్ల క్రితం ఓ మునీశ్వరుడు బోధించారు. అప్పటి నుంచి నిస్వార్థంగా ఉచితంగా లక్షలాది మంది శ్వాస సంబంధిత రోగులకు చేప ప్రసాదం పంపిణీ చేస్తున్నాం. ఇప్పటివరకూ గత ప్రభుత్వాలన్నీ పూర్తి సహకారాన్ని అందిస్తూ అన్ని ప్రభుత్వ శాఖలు బాధ్యతగా ఏర్పాట్లు చేస్తూ వస్తున్నారు. ఈ ఏడాది కూడా ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వాని కోరాం. చేప ప్రసాదం పంపిణీకి ఎప్పటిలాగానే ఆర్టీసీ, జీహెచ్ఎంసీ, వాటర్ వర్క్స్, మున్సిపాలిటీ, పోలీస్ శాఖలతో పాటు మత్స్య శాఖను కావాల్సిన చేపల్ని సిద్ధం చేయాల్సిందిగా లిఖిత పూర్వకంగా సంప్రదించాం అని బత్తిని అమర్నాథ్ గౌడ్ తెలిపారు. చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకూ చేప ప్రసాదం ఎవరైనా తీసుకోవచ్చని గర్భిణీలు మాత్రమే తీసుకోవద్దని బత్తిని కుటుంబ సభ్యులు సూచించారు. పరగడుపున లేదా భోజనం తీసుకున్న 3 గంటల తర్వాత చేప ప్రసాదం తీసుకోవాలని అన్నారు.

**ప్రత్యేక ఏర్పాట్లు**

చేప ప్రసాదం కోసం వేలాదిగా తరలివచ్చే వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా పంపిణీ సజావుగా సాగడానికి ప్రభుత్వంతో పాటు పలు స్వచ్ఛంద సంస్థలు కూడా ముందుకొస్తున్నాయి. రోగులకు భోజనం, కాఫీ, టీ, టిఫిన్, మజ్జిగ, మంచినీరు అందిస్తామని అగ్రవాల్ సేవా దళ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు చెప్పారు. క్యూ లైన్ లో రోగులు ఏ విధంగా ఇబ్బంది పడకుండా వాలంటీర్లు సేవలందిస్తారని చెప్పారు. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో పంపిణీ రోజున దివ్యాంగులు, వృద్ధులు, మహిళల కోసం ప్రత్యేక క్యూలైన్లు కౌంటర్లు ఉంటాయని తెలిపారు.

# ప్రారంభమైన టెట్ సీబీటీ ఆదారిత పరీక్ష

మొదటి పేజీ తరువాయి

పేపర్-2, ఈనెల 30, 31, వచ్చేనెల ఒకటి, రెండో తేదీన పేపర్-1 రాతపరీక్షలను నిర్వహిస్తారు. వచ్చేనెల ఒకటో తేదీన పేపర్-2 మ్యాథ్స్, సైన్స్ అభ్యర్థులకు మైనర్ మీడియంలో రాతపరీక్ష ఉంటుంది. సోమవారం నుంచి ప్రారంభమయ్యే రాతపరీక్షలకు విద్యాశాఖ అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టారు. రాష్ట్రవ్యాప్తంగా 80 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఆదిలాబాద్లో ఒకటి, భద్రాద్రి కొత్తగూడెంలో ఒకటి, హన్మకొండలో నాలుగు, హైదరాబాద్లో రెండు, కరీంనగర్లో ఎనిమిది, ఖమ్మంలో ఎనిమిది, మహబూ బ్నగర్లో రెండు, మేడ్చల్ మల్కాజిగిరిలో 25, నల్లగొండలో ఒకటి, నిజామాబాద్ లో రెండు, పెద్దపల్లిలో మూడు, రంగారెడ్డిలో 17, మెదక్లో ఒకటి, సిద్ధిపేటలో రెండు, సూర్యాపేటలో రెండు, వరంగల్లో ఒకటి చొప్పున పరీక్షా కేంద్రాలున్నా యి. రాష్ట్రవ్యాప్తంగా టెట్కు 2,86,386 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారు. వారిలో పేపర్-1కు 99,958 మంది, పేపర్-2కు 1,86,428 మంది ఉన్నారు. ప్రతిరోజూ రెండు విడతల్లో రాతపరీక్షలను నిర్వహిస్తామని టెట్ కన్వీనర్, ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ ఎం రాధారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం తొమ్మిది నుంచి 11.30 గంటల వరకు మొదటి విడత, మధ్యాహ్నం రెండు నుంచి 4.30 గంటల వరకు రెండో విడత పరీక్షలు జరుగుతాయని పేర్కొన్నారు. పరీక్ష ప్రారంభానికి 15 నిమిషాల ముందే పరీక్షా కేంద్రం గేట్లు మూసివేస్తారు. అంటే ఉదయం విడతకు 8.45 గంటలకు, మధ్యాహ్నం విడతకు 1.45 గంటలకే గేట్లు అధికారులు మూసివేస్తారు. బయోమెట్రిక్ విధానం అమల్లో ఉన్నందున అభ్యర్థులను పరీక్ష ప్రారంభానికి గంటన్నర ముందు నుంచే పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తారు. సకాలంలో అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అధికారులు సూచించారు. అభ్యర్థులు హాల్టికెట్తోపాటు బ్లాక్/బ్లూ బాల్ పాయింట్ పెన్ను, ఫొటో గుర్తింపు కార్డును వెంటతెచ్చుకోవాలని అధికారులు సూచించారు. కాలిక్యులేటర్లు, లాగరిథమ్ టేబుళ్లు, పేజర్, సెల్‌ఫోన్లు, స్మార్ట్ వాచ్లు, ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించబోమని అధికారులు స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# చడ్డీ గ్యాంగ్ తరహాలో చుడిదార్ గ్యాంగ్


**చడ్డీ గ్యాంగ్ కలకలం మరువక ముందే చుడిదార్ గ్యాంగ్ ఆనవాళ్లు**

**ఎస్ఆర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోరీ**



హైదరాబాద్, మే 20 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ లో చడ్డీ గ్యాంగ్ సృష్టించిన కలకలం గురించి మరువక ముందే నగరంలో మరో గ్యాంగ్ పుట్టుకొచ్చింది. చడ్డీ గ్యాంగ్ తరహాలోనే చుడిదార్ గ్యాంగ్ తయారయ్యింది. శనివారం రాత్రి ఎస్ఆర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జెక్ కాలనీలోని ఓ ఫ్లాట్ లో చొరబడి 4తులాల బంగారం, లక్ష రూపాయల నగదు, ఒక ల్యాప్టాప్ దోచుకున్నారు చడ్డీ గ్యాంగ్. వివరాల్లోకి వెళితే జెక్ కాలనిలో నివాసం ఉండే కే వెంకట్రావు అనే ప్రైవేట్ ఉద్యోగి కుటుంబంతో కలిసి ఒంగోలు వెళ్ళాడు. శనివారం వెంకట్రావు పనిమనిషి వచ్చి చూడగా ఇంటి తాళం పగలకొట్టి ఉండటం గమనించింది.ఈ ఘటన తెలుసుకున్న వెంకట్రావు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేసాడు. వెంకట్రావు ఫిర్యాదుతో దర్యాప్తు చేపట్టిన పోలీసులు సీసీటీవీ ఫుటేజ్ పరిశీలించగా చుడిదార్ గ్యాంగ్ పనిగా గుర్తించారు. ప్రస్తుతం చుడిదార్ గ్యాంగ్ కోసం పోలీసులు గాలిస్తున్నారు.

## ఏసీబీకి చిక్కిన మరో మూడు అవినీతి తిమింగలాలు



తెలంగాణ బ్యూరో, మే 20 (తీన్మార్ న్యూస్): అవినీతి నిరోదక శాఖ (ఏసీబీకి) మరో మూడు అవినీతి తిమింగలాలు చిక్కాయి. హనుమకొండ జిల్లాలో మే 20 సోమవారం ఓ రైతు దగ్గర నుంచి లంచం తీసుకుంటూ కమలాపూర్ తహసీల్దార్ మాధవి రెడ్ హ్యాండెడ్‌గా ఏసీబీకి పట్టుబడింది. దీంతో ఆమెను అదుపులోకి తీసుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మరో చోట ముప్పై ఐదు వేల రూపాయలు లంచం తీసుకుంటూ ఏసిబి అధికారులకు రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం, నానాజిపూర్ గ్రామపంచాయతీ కార్యదర్శి- రాధికారెడ్డి, బిల్ కలెక్టర్ బాలరాజులు పట్టుబడ్డారు. కాగా రాజన్న సిరిసిల్ల జిల్లా పంచాయతీరాజ్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంటుగా పనిచేస్తున్న జోగినిపల్లి భాస్కర్ రావును ఏడువేల రూపాయలు లంచం తీసుకుంటుండగా ఏసిబి అధికారులు పట్టుకున్నారు. ఈ ఘటనలకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సింది.

## ఈ నెల 29, 30 తేదీలలో మేడారంలో అమ్మవార్ల దర్శనం నిలిపివేత

మొదటి పేజీ తరువాయి

ఆరోపిస్తున్నారు. 1972లో అప్పటి మంత్రి పోరిక జగన్నాయక్ మేడారం జాతర కార్యాలయం కోసం వరంగల్‌లో స్థలాన్ని కేటాయించారని, నిధులు సమకూరక భద్రాకాళి, మెట్టుగుట్ట రామలింగేశ్వరస్వామి ఆలయాల నుంచి 2 కోట్లు సేకరించి నగర నడిబొడ్డున ఆఫీసు నిర్మించారని గుర్తుచేశారు. ఇందులోనే అన్ని దేవాదాయ శాఖ కార్యాలయాలు కొనసాగుతున్నప్పటికీ ఒక్క మేడారం కార్యాలయాన్ని ఖాళీ చేయించి, వేద పాఠశాల ఏర్పాటుకు ప్రయత్నిస్తున్నారని పూజారులు విమర్శించారు. అమ్మవార్లకు కేటాయించిన స్థలంలోనే కార్యాలయాన్ని కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. ఈ క్రమంలోనే రెండు రోజులు దర్శనం నిలిపివేస్తామని తెలిపారు. అధికారులు స్పందించకుంటే జూన్ మొదటి వారంలో వరంగల్‌లో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## బాసర ట్రిపుల్ ఐటీ అడ్మిషన్ల నోటిఫికేషన్ కై పడిగాపులు పదిపాసైన విద్యార్థుల పడిగాపులు

మొదటి పేజీ తరువాయి

సుమారు మూడు వారాలైనా కూడా ఇంకా ఆర్జీయూకేటీలో అడ్మిషన్‌కు సంబంధించిన నోటిఫికేషన్ విడుదల చేయలేదు. దీంతో విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ఆందోళన నెలకొంది. నోటిఫికేషన్ ఎప్పుడెప్పుడు విడుదల చేస్తారని ఎదురుచూస్తున్నారు. ఇదిలా ఉండగా 2008లో అప్పటి ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి గ్రామీణ ప్రాంత మెరిట్ విద్యార్థులకు నాణ్యమైన ఇంజినీరింగ్ విద్య అందించేందుకు బాసరలో ఆర్జీయుడేటీని ఏర్పాటు చేశారు. పదో తరగతిలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు ఈ యూనివర్సిటీలో చదువుకునేందుకు అవకాశం లభిస్తుంది. ఇందులో సీటు సాధించిన విద్యార్థులు రెండేళ్లు పీయూసీ (ఇంటర్)తో పాటు నాలుగేళ్లు ఇంజినీరింగ్ కోర్సు చేయాల్సి ఉంటుంది. ఏటా ఇక్కడ 1500 సీట్లు భర్తీ చేస్తున్నారు.

ఆర్జీయూకేటీ అడ్మిషన్ నోటిఫికేషన్ సకాలంలో రిలీజ్ చేయకపోతే అకాడమిక్ ఇయర్ ఆలస్యమయ్యే ప్రమాదం ఉంది. అయితే రాష్ట్రంలో బాసర ట్రిపుల్‌ఐటీతో పాటు మరో రెండు ఆఫ్ క్యాంపస్‌లు పెట్టాలని సర్కార్ యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ ఏడాది నుంచే అడ్మిషన్లు ప్రారంభిస్తే ఎలా ఉంటుంది అనేదానిపై చర్చలు జరుగుతున్నాయి. మరోవైపు విద్యార్థులు, పేరెంట్స్ అడ్మిషన్ షెడ్యూల్ త్వరగా విడుదల చేయాలని కోరుతున్నారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

## ట్రెండింగ్ అవుతున్న డ్రై ప్రమోషన్

సాఫ్ట్‌వేర్, బ్యాంకింగ్, ఈ-కామర్స్ తదితర రంగాల్లో పనితీరులో ఎప్పటికప్పుడు సరికొత్త పోకడలు వాడుకలోనికి రావడం మనం చేస్తూనే ఉన్నాము. ప్రధానంగా కోవిడ్ సంక్షోభంలో సాఫ్ట్ వేర్ రంగంలో వర్క్ ఫ్రమ్ హోమ్, ఆ తర్వాత మూన్‌లైటింగ్, కాఫీ బ్యాడ్జింగ్, క్వైట్ క్విటింగ్ పేరుతో జాబ్ మార్కెట్లో కొత్త ట్రెండ్‌లు చూస్తూ వచ్చాము. దానిలో భాగంగానే ఇప్పుడు డ్రై ప్రమోషన్ అనే కొత్త ట్రెండ్ ప్రచారంలోకి వచ్చింది.ప్రభుత్వ రంగంలో నైనా ప్రైవేటు రంగంలోనైనా ఉద్యోగుల ప్రాథమిక లక్ష్యం తాను పనిచేసే సంస్థలో వేతనాలు సౌకర్యాల పెరుగుదలతో కూడిన పదోన్నతి సాధించడం. సాధారణంగా ఉద్యోగికి లభించే ప్రమోషన్ అతను పనిచేస్తున్న కాలాన్ని బట్టి అతని పనిచేస్తున్న తీరును బట్టి అతని నైపుణ్యాన్ని బట్టి పదోన్నతి కల్పించడం జరుగుతుంది.ఉద్యోగులు తనకు పదోన్నతి లభించడాన్ని సంతోషంగా భావిస్తారు. కారణం తనకు హోదాతో పాటు వేతనం పెంపు ఉంటుందని. అలా కాకుండా పదోన్నతి వచ్చి, వేతనంలో స్వల్ప పెరుగుదల వచ్చినా అటువంటి పదోన్నతిని తిరస్కరిస్తూ గత ఉద్యోగ బాధ్యతలను కొనసాగించే వాళ్ళు కూడా లేకపోలేదు. ప్రస్తుతం పదోన్నతులు విషయంలో పై పరిస్థితులకు భిన్నంగా ప్రపంచ జాబ్ మార్కెట్‌లో కొత్త ధోరణులు పుట్టుకొస్తున్నాయి. వాటిలో ప్రస్తుతం చర్చల్లో కనిపిస్తున్న ట్రెండ్ 'డ్రై ప్రమోషన్' ఈ ట్రెండ్ ప్రకారం ఉద్యోగికి ప్రమోషన్ ఇవ్వడం ద్వారా కంపెనీలో హోదా పెరుగుతుంది. పని భారం పెరుగుతుంది. బాధ్యతలు విస్తరిస్తాయి. కానీ వేతనం, ప్రోత్సాహకాలు మాత్రం మారవు. అంటే ప్రమోషన్ పేరిట లభించిన అదనపు బాధ్యతలను ఏ విధమైన అదనపు ద్రవ్య ప్రయోజనాలు లేకుండా నిర్వర్తించవలసి ఉంటుంది. ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందో పరిశీలిస్తే.. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న ఆర్థిక మాంద్యం, వేగంగా మార్పులు సంతరించుకుంటున్న సాంకేతికత, పరిశ్రమ అవసరాలు, సంక్షోభ పరిస్థితులు ఇవన్నీ కలిసి జాబ్ మార్కెట్లో ఈ నయా ట్రెండ్‌ను సృష్టించాయికోవిడ్ సమయంలో సాఫ్ట్ వేర్ రంగానికి మంచి భూమ్ వచ్చింది. సాఫ్ట్‌వేర్ నిపుణులను అత్యధిక వేతనాలు ఇచ్చి అత్యధికులను నియమించుకున్నాయి కంపెనీలు. అయితే ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న ఆర్థిక మాంద్యం, మధ్య ప్రాచ్యంలో అస్థిర పరిస్థితులు వంటి కారణాల వల్ల మార్కెట్‌కు అనుకూల పరిస్థితులు లేవు. దీంతో చిన్న చిన్న స్టార్టప్స్ నుంచి బడా బడా టెక్ కంపెనీల వరకు ప్రాజెక్టుల కొరత తీవ్రంగా వేధించడం మొదలయ్యింది. ఈ సంక్షోభం నుంచి బయటపడేందుకు ఉత్పాదక వ్యయంలో తగ్గింపుకు చర్యలు తీసుకుంటున్నాయి. ఈ దిశగా అన్ని కంపెనీలు ఆచితూచి అడుగులు వేస్తున్నాయి. ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా పలు కంపెనీలు భారీగా ఉద్యోగులను తగ్గించుకోవడం ప్రారంభించాయి. కొత్త నియామకాలు చేపట్టడం ఆపేశాయి. లేఆఫ్స్, రిమోట్ వర్క్, కృత్రిమ మేధ వినియోగం పేరుతో పొదుపు మంత్రాన్ని జపిస్తున్నాయి. గతంలో ఆఫర్ లెటర్ ఇచ్చిన వారిని సైతం ఆఫీసులకు పిలవడం మానేసాయి. దాదాపు అన్ని కంపెనీలు జీతాల పెంపు నిలిపేశాయి. ఉన్నత హోదాలో ఉండి అధిక జీతాలు పొందే వారిపై వేటు వేయడం ఆరంభించాయి. ఇదే సమయంలో వీరి స్థానాన్ని భర్తీ చేయడానికి జూనియర్లకు ప్రమోషన్ ఇవ్వడం మొదలు పెట్టాయి. అయితే ప్రమోషన్ పొందిన ఈ ఉద్యోగులకు మాత్రం హోదా పెంచారు తప్ప వేతనంలో కానీ, సౌకర్యాలలో కానీ ఏ విధమైన పురోగతి లేకుండా గత వేతనంతోనే అదనపు బాధ్యతలు అప్పగించడం జరిగింది. అయితే వేతన పెరుగుదల లేకుండా జూనియర్ ఉద్యోగులు దీనిని స్వీకరిస్తారా? అంటే స్వీకరించక తప్పని పరిస్థితి నేడు నెలకొంది. నేడు చాలా కంపెనీలు తమ ఉద్యోగులకు లేఆఫ్ ఇస్తున్న సంగతి నిత్యం చూస్తూనే ఉన్నాం. ఈ సమయంలో ఉన్న ఉద్యోగం ఉంటుందా.. ఉడుతుందా? అనే ఆందోళనకర స్థితిలో కంపెనీ ఉద్యోగులు తమ విధులను నిర్వహిస్తున్నారుకంపెనీలు ప్రతిపాదించే ఈ 'డ్రై ప్రమోషన్' ట్రెండ్‌తో ఉద్యోగుల్లో ప్రమోషన్ వచ్చిందనే ఆనందం కన్నా బాధ్యతలు, పనిభారం పెరగడంతో వారిలో అశాంతి నెలకొనడం అత్యంత సహజం. అయితే కంపెనీ ప్రతిపాదనను తిరస్కరించే ధైర్యం మాత్రం ఉద్యోగులలో కనిపించడం లేదు. ఒకవేళ డ్రై ప్రమోషన్‌ను ఉద్యోగులు తిరస్కరిస్తే భవిష్యత్‌లో కంపెనీ నుండి సమస్యలు ఎదురు కావచ్చు అనే భయం కూడా వారిని వెంటాడుతోంది. దీనిని అవకాశంగా తీసుకున్న కంపెనీలు తమ ఉత్పాదక వ్యయం తగ్గించుకుని లాభాలు నిలబెట్టుకోవడానికి ఓ విన్నూత ట్రెండ్‌గా ఈ డ్రై ప్రమోషన్ ఉపయోగపడుతూ ఉంది. అయితే కార్పొరేట్ వర్గాలు మాత్రం దీనిపై భిన్నంగా స్పందిస్తున్నాయి. ఇది యాజమాన్యాలకు మాత్రమే కాదు ఉద్యోగులకు కూడా ప్రయోజనకరమే అని వాదిస్తున్నాయి. ఎందుకంటే ప్రస్తుతం వేతనంలో పెరుగుదల లేకుండా పదోన్నతి చేపడుతున్న వారికి భవిష్యత్‌లో కంపెనీ మారినప్పుడు వేతనాలు అధికంగా లభించే అవకాశాలు డ్రై ప్రమోషన్ సహకరిస్తుంది అని కంపెనీ వర్గాలు చెబుతున్నాయి.

# బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే మాటలు మూటలు

**- అంతస్తులు అవినీతి ఎత్తిపోతలు శిథిలావస్థలో**

**- కాంగ్రెస్ హాయంలో నిర్మించిన ఎత్తిపోతల పథకాలు గతి**

**- గత బిఆర్ఎస్ పాపానికి ఆయకట్టుకు నీరు అందక వేల ఎకరాలు బీడు భూములుగా**

**- మాజీ ఎమ్మెల్యే కనీసం ఎత్తిపోతల పథకాలను పట్టించుకోలే**

**- తాగునీటి కోసం జూరాల కు 1 టీఎంసీ నీటిని విడుదల**

**- ఎత్తిపోతల పథకాలను పునరుద్ధరించి మోటార్లకు రిపేర్లు కొత్త మోటర్లు బిగించి ఆయకట్టు రైతాంగానికి నీరందిస్తాం**

**- దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి**

దేవరకద్ర ప్రతినిధి, మే 20(తీన్మార్ న్యూస్): బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే కేవలం మాటలు మాటలు అంతస్తులు అవినీతి రైతులను ఎత్తిపోతల పట్టించుకున్న పాపాన పోలేదని ఎత్తిపోతల పూర్తిగా శిథిలావస్థలో చేరాయిని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి ఆరోపణలు చేశారు. వనపర్తి జిల్లా మదనాపురం మండల కేంద్రంలోని పలు ఎత్తిపోతల పథకాలను పరిశీలించిన గ్రామ మండల రైతులు నాయకులతో కలిసి దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్య




వైఖరి, మాజీ ఎమ్మెల్యే అలసత్వం కారణంగా శిథిలావస్థలో ఉన్న ఎత్తిపోతల పథకాలు అన్నారు. రామన్ పాడ్ ఎత్తిపోతల 1,రామన్ పాడ్ ఎత్తిపోతల 2,శంకర్ సముద్రం ఎత్తిపోతల,సరళ సాగర్ ఎత్తిపోతల,కురుమూర్తి రాయ ఎత్తిపోతలను పరిశీలించి వాటి కింద ఉన్న మోటార్లను స్థానిక రైతులు, ఇరిగేషన్ అధికారులతో కలిసి పరిశీలించి, అనంతరం నామమాత్రంగా బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రారంభించిన పేరూరు ఎత్తిపోతలను పరిశీలించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా గత కాంగ్రెస్ ప్రభుత్వంలో నిర్మించిన ఎత్తిపోతల పథకాలు, వాటి కింద మోటర్లు శిథిలావస్థకు చేరి, ఆయకట్టుకు నీరు అందక ఎత్తిపోతల పథకాల కింద ఉన్న సుమారు పదివేల ఎకరాలు బీడు పడ్డాయని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే కనీసం ఎత్తిపోతల పథకాలను పట్టించుకోలేదని తెలియజేశారు. తమ ప్రభుత్వం ఎత్తిపోతల పథకాలను పునరుద్ధరించి, మోటార్లకు రిపేర్లు చేయించి, అవసరమైన చోట్ల కొత్త మోటర్లు బిగించి ఆయకట్టు రైతాంగానికి నీరందిస్తామని జియంఆర్ భరోసా ఇచ్చారు. వీటితోపాటు గత ప్రభుత్వంలో నామమాత్రంగా ప్రారంభించిన పేరూరు ఎత్తిపోతలను



సైతం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పనులు పూర్తి చేయించి, ఆయకట్టు రైతులకు అందిస్తామని తెలిపారు. అదేవిధంగా తాగునీటి అవసరాల కోసం తమ ప్రభుత్వం కర్ణాటక ప్రభుత్వంతో చర్చించి జూరాల కు 1 టీఎంసీ నీటిని విడుదల చేయించుకున్నామని, ఇది తమ ప్రభుత్వం నిబద్ధత అని తెలిపారు. ఈ సందర్భంగా జియంఆర్ గారు కర్ణాటక ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు.




# గేదెను ఢీకొట్టిన ద్విచక్రవాహనం... వ్యక్తి మృతి



గరిడేపల్లి, మే 20(తీన్మార్ న్యూస్): గేదెను ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం సూర్యాపేట జిల్లా, గరిడేపల్లి మండల పరిధిలోని రాయునిగూడెం గ్రామ శివారులో చితు చేసుకుంది. స్థానిక ఎస్ఐ ఈటె సైదులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని మంగాపురం గ్రామానికి చెందిన పేరబోయిన నాగరాజు(40) ఆదివారం తన ద్విచక్ర వాహనం పై పని నిమిత్తమై హుజూర్ నగర్ వెళ్ళాడనీ, హుజూర్ నగర్ నుంచి తిరిగి వచ్చే క్రమంలో రాయిని గూడెం గ్రామ శివారు కు చేరుకునేసరికి రాత్రి (10:45) కావడంతో తనకు ఎదురుగా రోడ్ పై ఉన్న గేదె కనపడక ప్రమాదవశాత్తు ద్విచక్రవాహనంతో ఢీ కొట్టాడని అన్నారు. దీంతో మృతుని తలకు, ఛాతికి బలమైన దెబ్బలు తగలడంతో వెంటనే హుజూర్ నగర్ ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారని, మెరుగైన చికిత్స కొరకు ఖమ్మంలోని కిమ్స్ హాస్పిటల్ కు తరలించగా నాగరాజును పరీక్షించిన వైద్యులు సీరియస్ గా ఉందని, మరొక హాస్పిటల్ కు తరలించమని సూచించారని, మరొక హాస్పిటల్ కి తరలించే క్రమంలో మృతి చెందినాడని అన్నారు. మృతుని భార్య పేరబోయిన మమతా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఈట సైదులు తెలిపారు. కాగా మృతునికి ఒక కుమార్తె, కుమారుడు కలరు.

# పంట పొలాలలో మందుబాబుల ఆగడాలు

**- తాగిన సీసాలను పగలగొట్టి వెళ్తున్న మందుబాబులు**

**- వ్యవసాయ పొలాల్లో నడవలేక పోతున్న రైతులు**




గరిడేపల్లి, మే 20(తీన్మార్ న్యూస్): గ్రామాల్లో విచ్చలవిడిగా వెలసిన బెల్టు షాపుల వలన మందుబాబులకు ఆగడాలకు అడ్డే లేకుండా పోయింది. వారి సరదా కాస్త రైతులకు శాపంగా మారింది.

ఆదివారం వచ్చిందంటే మందుబాబులు ఇష్టానుసారంగా పంట పొలాలలోకి వెళ్లి మందు తాగి సీసాలు పగులగొట్టి వెళ్తున్నారు. వీటి వలన రైతులకు వ్యవసాయం చేయాలంటే పెద్ద తలనొప్పిగా మారింది. వ్యవసాయ పనుల సమయంలో సేద తీరడానికి రైతులు పొలాలలో చెట్లను పెంచడం జరుగుతుంది. ఈ చెట్ల నీడను అడ్డగా చేసుకొని మందుబాబులు వేసవి తరుణంలో పంట లేని సమయంలో రైతులు లేని సమయంలో పీకల దాకా తాగి సీసాలు పగలగొట్టి ఇష్టానుసారంగా ఎటుపడితే అటు విసిరి వేయడం జరుగుతుంది. పంట పొలాలను లక్ష్మీదేవి స్వరూపంగా, కన్నతల్లిలా చూసుకొని, వ్యవసాయమే జీవనాధారంగా బ్రతికే రైతులు పొలాల వద్దకు వెళ్ళినప్పుడు ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలు దర్శనమిస్తుండడంతో విస్తూ పోతున్నారు. దుక్కి దున్నే తరుణంలో నాట్లు వేసే సమయంలో అటు రైతులకు ఇటు కూలీలకు ఈ గాజు వక్కలు కుచ్చుకోవడంతో తీవ్ర గాయాలయి అనారోగ్య బారిన పడుతున్నారు. పొలాల్లో కూర్చొని ఫుల్‌గా తాగుతారు. ఆపై అక్కడే సీసాలు పగులగొట్టి వెళ్లిపోతారు. దీని వల్ల నాటు వేయడానికి వచ్చిన రైతులు నరకం చూస్తున్నారు. నిత్యం కాళ్లకు, చేతులకు ఎటువంటి రక్షణ ఏర్పాటు లేకుండా పొలాల్లో పనులు చేసే రైతులకు గాజుపెంకులు గుచ్చుకుంటూ ప్రమాదకరంగా మారాయి. దీంతో ఈ పరిసరాల్లో వ్యవసాయ పనులంటేనే రైతులు హడలిపోతున్నారు. వ్యవసాయం, కూలే జీవనాధారంగా బతికే తాము గాయాలపాలైతే దిక్కేవరని ప్రశ్నిస్తున్నారు. రోడ్ల పక్క, పొలాల వెంబడి మందు తాగేవారిని, వారి ఆగడాలను అరికట్టాని రైతులు కోరుతున్నారు.

# స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే జయ రాములు విగ్రహ ఏర్పాటుకు కౌన్సిల్ తీర్మానం చేయాలి

**- మున్సిపల్ చైర్మన్ మరియు కౌన్సిలర్ల కు వినతి పత్రం అందజేసిన ఐక్యవేదిక**



వనపర్తి ప్రతినిధి, మే 20(తీన్మార్ న్యూస్): వనపర్తి మున్సిపాలిటీ లో మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ కౌన్సిల్ సభ్యుల సమక్షంలో అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు సతీష్ యాదవ్, ఎస్సీ మానిటరింగ్ సభ్యులు గంధం నాగరాజు, సిపిఐ కార్యదర్శి రమేష్, టిడిపి నాయకులు కొత్త గొల్ల శంకర్, నాయకులు శివకుమార్ తదితరులు ఈనెల 24 మాజీ ఎమ్మెల్యే మూలమల్ల జయరాములు వర్ధంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, దానికి సంబంధించిన తీర్మానాలు చేయాలని కోరారు. దానికి స్పందించిన చైర్మన్ వైస్ చైర్మన్ ప్రస్తుతం ఎన్నికల కోడ్ ఉందని, దాని తర్వాత ఎమ్మెల్యే, కలెక్టర్ లు సంప్రదించి సానుకూలంగా నిర్ణయం తీసుకుంటామని తెలియజేయడంతో వారికి అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులు సతీష్ యాదవ్ మాట్లాడుతూ గతంలో కౌన్సిల్ మీటింగ్ జరుగుతున్నప్పుడు ఈ విషయమై అప్పటి చైర్మన్ కౌన్సిల్ సభ్యుల సమక్షంలోనే వినతిపత్రం ఇవ్వడం జరిగిందని వారు దానికి స్పందించలేదని, ఇప్పటివరకు స్వర్గీయ జయరాములు విగ్రహం నిర్మాణనికి తీర్మానం చేయుకపోగా వారి పేరు మీద ఉన్న పంచాయతీరాజ్ గెస్ట్ హౌస్ లాక్కొని, ఆ పేరు తొలగించి ఆఫీసు భవనానికి తీసుకున్నారని ఇలాంటి చర్యల వలన ప్రజలకు నాయకులు దూరమవుతారని వెంటనే మూలమల్ల జయరాములు స్మారకార్థం నిర్మించిన పంచాయతీరాజ్ గెస్ట్ హౌస్ ను పునరుద్ధరించి వనపర్తి ప్రజలకు, ప్రజా సంఘాలకు సౌకర్యం కల్పించాలని కోరారు. స్థానిక ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డి మరియు జిల్లా కలెక్టర్లు ఎన్నికల కోడ్ తర్వాత సంప్రదించి జయ రాములు స్మారక గెస్ట్ హౌస్ ను పునరుద్ధరించి, వారి విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేయిస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

# మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సాయం



పెబ్బేరు, మే 20(తీన్మార్ న్యూస్): పెబ్బేరు మండలం, రంగాపురం గ్రామానికి చెందిన దేవర్ల మశన్న (92) అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే మేఘారెడ్డికి విషయం తెలియజేయగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి మృతుడి కుటుంబానికి 5వేల రూపాయలు పంపించగా మృతుడి కుటుంబానికి సింగిల్ విండో డైరెక్టర్ పెద్దింటి చంద్రయ్య స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలసి అందజేశారు. మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సి సెల్ మండల ప్రధాన కార్యదర్శి దారపోగు వెంకటేష్, పిట్ట నాగేంద్రం, ఆటో బాలస్వామి, పిట్ట రాముడు, దేవర్ల నాగేంద్రం, దేవర్ల బుచ్చన్న, గోవిందు, తదితరులు పాల్గొన్నారు.

# భాజపా ఎమ్మెల్సీ అభ్యర్థి ని గెలిపించండి



హుజుర్ నగర్, మే 20(తీన్మార్ న్యూస్): బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రేమిందర్ రెడ్డి గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బొబ్బా భాగ్యరెడ్డి కోరారు. సోమవారం హుజుర్ నగర్ పట్టణంలో జీవీపీ ఫంక్షన్ హాల్ లోఏర్పాటు చేసిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా హాజరైన మల్కాజ్ గిరి లోక్ సభ బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ ప్రజల తరఫున, పట్టు భద్రుల ప్రతినిధిగా ప్రశ్నించే గొంతుకగా శాసన మండలి ఉప ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ ని తొలి ప్రాధాన్యత ఓటు తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నల్లగొండ లోక్ సభ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి, రాష్ట్ర నాయకురాలు చల్లా శ్రీలత రెడ్డి, హుజూర్ నగర్ అసెంబ్లీ కన్వీనర్ అంబళ్ళ నరేష్ గౌడ్, మండల అధ్యక్షులు మండల కోఆర్డినేటర్స్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు బిఆర్ఎస్ ఎమ్మెల్సీ ఉపఎన్నిక సమావేశం



హుజుర్నగర్, మే 20(తీన్మార్ న్యూస్): నల్గొండ -ఖమ్మం -వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నిక సందర్భంగా నియోజకవర్గ కేంద్రమైన హుజుర్ నగర్ లో మంగళవారం నియోజకవర్గ ఇంచార్జి వంటెద్దు నరసింహా రెడ్డి అధ్యక్షతన నియోజకవర్గ గ్రాడ్యుయేట్స్ సమావేశం మేళ్లచెర్వు రోడ్డు లో గల శ్రీ లక్ష్మి ఫంక్షన్ హాల్లో నిర్వహించడం జరుగుతుందని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఇరుగు పిచ్చయ్య తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కె.తారక రామారావు, విధ్యుత్ శాఖ మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీష్ రెడ్డి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్ ముఖ్యఅతిధిలుగా హాజరుకానున్నారని ప్రతి భూత్ నుండి అత్యధిక సంఖ్యలో గ్రాడ్యుయెట్స్ తప్పకుండ హాజరు కావాలని కోరారు.

# పత్రికలలో వచ్చిన కథనానికి స్పందించిన స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ ముదిరాజ్



వనపర్తి ప్రతినిధి, మే 20(తీన్మార్ న్యూస్): వనపర్తి పట్టణం నియోజకవర్గ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ ముదిరాజ్ ప్రముఖ దినపత్రికల్లో వచ్చిన కథనానికి స్పందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వనపర్తి పట్టణం లో 5వార్డు ఇందిర కాలనీ లో పి.జ్యోతి అనే మహిళా డబుల్ బెడ్రూం కోసం 2023 లో అప్లై చేసిన అధికారులు స్పందించట్లేదని అంగవైకల్యం తో నిస్సహాయ స్థితిలో ఉండి అధికారుల చుట్టూ తిరిగిన ప్రయోజనం లేదని తెలిపారు. ఇంటి కిరాయి కట్టే సోమత లేకపోతే అద్దె ఇంటి యజమాను లు సమాను తో కాలిచేయిం చ్చారని కొన్ని రోజులు గా కాలనీ రోడ్ పక్కన జీవనం సాగిస్తుంటే కాలనీ వాసులు చూడలేక చిన ఇంటిలో నివాసం ఇచ్చారని బాధని వెళ్ళపుచ్చుకున్నారు. అధికారులు డబల్ బెడ్ రూమ్ ఇండ్లను ఎవరికిచ్చారు? నిరుపేద లకు కనీస నివాస స్థోమత సామాన్య ప్రజలకు అందవలసిన పథకాలు ఎవరికీ అందుతున్నాయని ప్రశ్నించారు.డబల్ బెడ్ రూం ఇండ్లలో చాలా వరకు అసలైన లబ్ధిదారులకు అందలేదని కొందరు వ్యక్తులు ఇండ్లను మంజురు అయినప్పటి కి లబ్ధిదారులుతో డబ్బులు ఉసులు చేశారని ఆరోపణలు వస్తున్నాయి. కొంతమంది డబుల్ బెడ్రూమ్ ఇండ్ల ను ఇంతరులకు వ్యయ విక్రయా లు కూడా సాగిస్తున్నారని పట్టణ ప్రజలు అందరు గమనిస్తున్న నాయకులు అధికారులు నిమ్మకు నిరె తనట్లు వ్యవహరిస్తూన్నారని ఈ అంశం స్థానిక ఎమ్మెల్యే మేఘారెడ్డి, కలెక్టర్ స్పందించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పై పూర్తి విచారణ జరిపి అర్హులైన సరైన నిరుపేద ప్రజలకు న్యాయం చెయ్యలని కోరారు.

# ఆటలతోనే పిల్లలకి ఏకాగ్రత

**- మార్షల్ ఆర్ట్స్ తోనే... మానసిక ప్రశాంతతా**

**- రణ్వీర్ తైక్వాండో అకాడమీ మాస్టర్ రమేష్**

జవహర్ నగర్, మే 20(తీన్మార్ న్యూస్): ఆరోగ్యమే మహాభాగ్యమని, మార్షల్ ఆర్ట్స్ తోనే మానసిక ప్రశాంతతా కలుగుతుందని, విద్యార్థులు చిన్నప్పటి నుంచే సాధన చేయాలని రణ్వీర్ తైక్వాండో అకాడమీ మాస్టర్ రమేష్ సూచించారు. ఈ నెల 19న స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ గోవా ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా ఇంటర్ నేషనల్ ఓపెన్ ఇన్విటేషనల్ మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో జవహర్నగర్ కి చెందిన విద్యార్థులు పాల్గొని బంగారు పథకాలు సాధించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ అంతర్జాతీయస్థాయి మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో పాల్గొని బంగారు పథకాలు సాధించడం సంతోషంగా ఉందని అన్నారు. మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో పల్గొన్న వైష్ణవి, అరుణ్ తేజ్ ప్రత్యేక ప్రతిభను కనబర్చి 4 బంగారు పథకాలు సాధించారు. ఈ మేరకు పథకాలు సాధించిన విద్యార్థులను జవహర్ నగర్ ప్రజలు అభినందించారు. ఛాంపియన్షిప్ పోటీల్లో 17రాష్ట్రాలు, 5 దేశాల విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు.




# ఆర్థిక సహాయం అందజేసిన బిజెపి నాయకులు





ఆత్మకూర్, మే 20(తీన్మార్ న్యూస్): ఆత్మకూరు మండలం, పిన్నమచర్ల గ్రామంలో అకాల వర్షం కారణంగా గ్రామానికి చెందిన బోయ నరేష్ ఇల్లు కూలిపోయింది.ఈ సందర్భంగా సోమవారం రోజు విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి అక్కడికి చేరుకొని వాస్తవ పరిస్థితి తెలుసుకున్నారు అనంతరం వారి కుటుంబ సభ్యులకు పదివేల రూపాయల ఆర్థిక సహాయని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా మరియు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఇస్తున్న ఇండ్ల నిర్మాణానికి సంబంధించి పథకాల ద్వారా గ్రామంలోని అర్హులైన వారందరికీ ఇల్లు వచ్చేలా చేస్తానని మాట ఇచ్చారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి మండల నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, ఆంజనేయులు, వల్లబ్దాస్ అనిల్ గౌడ్, భీమ్ రెడ్డి, సురేష్, సమ్మద్ గ్రామ నాయకులు అశోక్ భూపాల్, రాంరెడ్డి, అశోక్ నంద, మనోహర్ గౌడ్,మహేందర్రెడ్డి, కార్యకర్తలు, గ్రామపెద్దలు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ జెడ్పీటీసీ దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు

**- హాజరైన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం**

రామన్నపేట, మే 20(తీన్మార్ న్యూస్): మాజీ జెడ్పిటిసి జీనుకల వసంత ప్రభాకర్ దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రభాకర్ ఇంటికి వెళ్లి దంపతుల మెడలో గజమాలను వేసి, కేక్ కట్ చేయించి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఈ సందర్భంగా పట్టభద్రులను కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ పూస బాలమణి బాలనరసింహ, మేనిఫెస్టో కమిటీ సభ్యులు చామల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పున్న రమేష్, పట్టణ అధ్యక్షులు మహమ్మద్ జమీరుద్దీన్, ఎంపీటీసీ ఎండీ రెహాన్, సేవాదళ్ అధ్యక్షులు మోటే రమేష్, నాయకులు బత్తుల కృష్ణగౌడ్, ఎండీ అక్రమ్, ఆకవరపు మధుబాబు, గుత్త నరసింహారెడ్డి, జెల్ల వెంకటేష్, గోదాసు పృధ్వీరాజ్, చిల్లర కైలాసం, గాదె శోభారాణి, గోగు సత్యనారాయణ, రామిణి రమేష్, వనం బిక్షపతి, కొండ బుచ్చిబాబు, బొడ్డు శంకరయ్య, అస్లాం బేగ్, గురుకు శివ, కోట సుధాకర్, సాల్వేరు లింగం, ప్రవీణ్, బషీర్ బేగ్, గొలుసుల ప్రసాద్, తదితరులు ఉన్నారు.



# ఘనంగా జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు

**- ఫ్యాన్స్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ**

నేరేడుచర్ల, మే 20(తీన్మార్ న్యూస్): జూనియర్ ఎన్టీఆర్ జన్మదినం పురస్కరించుకొని నేరేడుచర్ల పట్టణ కేంద్రంలో జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేసిన అనంతరం కేకు కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఫ్యాన్స్ ఏర్పాటు చేసిన మజ్జిగ పంపిణీ శిబిరాన్ని స్థానిక వ్యాపారవేత్త పాల్వాయి రమేష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ నాయకులు పాల శ్రీను, కొమరరాజు నరేష్, పడిశాల బిక్షం, యడవెల్లి వినయ్, వినోద్, సైదులు, ఇంజమూరి చంటి, మధు, సందీప్, వినోద్, నవీన్, రాజేష్, రవి, తదితరులు పాల్గొన్నారు.



# గ్రంథాలయానికి కుర్చీలు అందజేత

**- అడిగిన వెంటనే మాట ఇచ్చిన ది మిషన్ సంస్థ ఫౌండర్**

**- సిఐ ఏడుకొండలు**



నల్లగొండ జిల్లా ప్రతినిధి, మే 20(తీన్మార్ న్యూస్): నల్గొండ జిల్లా కేంద్ర గ్రంథాలయానికి 20 కుర్చీలు అవసరం ఉన్నాయని అడిగిన వెంటనే తప్పకుండా నేను అందజేస్తానని ది మిషన్ సంస్థ ఫౌండర్ సిఐ ఏడుకొండలు ముందుకు వచ్చి మాట ఇచ్చారు. నిరుద్యోగుల పట్ల విద్యార్థుల పట్ల ఉద్యోగులకు ఆదర్శం ఉంటు జిల్లా కేంద్ర గ్రంథాలయానికి అడిగిన వెంటనే తన వంతు సాయంగా కుర్చీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పెరిక మధు, లింగస్వామి, వెంకటేష్, గ్రంథాలయ కార్యదర్శి బాలమ్మ, సిబ్బంది, గ్రంథాలయ పాఠకులు, తదితరులు పాల్గొని విజయవంతం చేశారు. సిఐ ఏడుకొండలు కు గ్రంథాలయం తరపున ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు.

# గౌటే ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుల కుటుంబాలకు బియ్యం అందజేత

రాజాపేట టౌన్, మే 20(తీన్మార్ న్యూస్): రాజపేట మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో కాకల్ల కరుణాకర్, బొల్లం రామయ్య మృతి చెందారు. విషయం తెలిసిన వెంటనే సోమవారం రోజున వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాలను గౌటే ఫౌండేషన్ చైర్మన్ గౌటే లక్ష్మణ్ పద్మ పరామర్శించి, ధైర్యం కల్పించారు. అనంతరం వారికి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుల కుటుంబాలకు 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. భవిష్యత్తులో వారి కుటుంబాలకు అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలొ ఎర్ర గోకుల కృష్ణ, కూతురు లింగం, గుర్రం బాబు, గుర్రం శ్రావణ్, గౌటే రాజు, బాబు, కోయ రాజు, శ్రీరాముల ప్రశాంత్, మామిడి రాజు, వరిమడ్ల కనకయ్య, గౌటే ప్రశాంత్, కొత్త ఉమేష్, గౌటే కృష్ణ, స్వర్గం బాలు, గౌటే భాస్కర్, గౌటే అరుణ్, దార్ల నరేష్, పుల్లంగారి వంశీ, తదితరులు పాల్గొన్నారు.





# నిరుద్యోగుల పక్షాన పోరాడే పార్టీ కాంగ్రెస్ పార్టీ

**- కన్న తల్లి లాంటి పార్టీ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీ**

**- రామన్నపేట సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు గంగుల వెంకటరాజీ రెడ్డి**

**- ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి**

రామన్నపేట, మే 20(తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ప్రజా పోరాటాలు చేసిన వ్యక్తి గత ప్రభుత్వంపై తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన వ్యక్తి నిత్యం ప్రజా సమస్యలపై తన గళాన్ని వినిపించే వ్యక్తి గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో గత ప్రభుత్వం కుట్రలు చేసి ఓడించింది తప్ప నిజమైన గెలుపు మల్లన్నది మాత్రమే జీవో నెంబర్ 46 వలన తెలంగాణ విద్యార్థులకు అన్యాయం జరుగుతుందని గత ప్రభుత్వం కుట్రపూరితంగా జీవో నెంబర్ 46 తీసుకువచ్చి హైదరాబాదులో ఇతరులకు అవకాశం కల్పించింది రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు జీవో నెంబర్ 46 ద్వారా జరిగే అన్యాయాలను తెలుసుకొని నిరుద్యోగులకు అన్యాయం జరగకుండా ఆ జీవో పై ప్రభుత్వం ఒక కమిటీ వేసి అధ్యయనం చేసి అన్యాయం జరగకుండా చూస్తారని తెలిపినారు. గత ప్రభుత్వం నిరుద్యోగులకు తీవ్రమైన అన్యాయం చేసింది అని ఈ ప్రభుత్వం వచ్చిన వెంటనే 30 వేల ఉద్యోగాలను నింపిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి దక్కుతుందని తెలిపినారు. ఏది ఏమైనా ప్రజల కోసం నిత్యం పోరాటం చేసే వ్యక్తి తీన్మార్ మల్లన్న ను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరినారు.



# ఫిట్ ఇండియా కాంపిటేషన్ పరుగు పందెంలో స్వర్ణం

**- జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన నిడుగుర్తి గ్రామ యువకుడు**

**- నిరు పేద కుటుంబం నుంచి వచ్చిన ఎం.గణేష్**

**- వరంగల్ అగ్ని వీర్ డిఫెన్స్ అకాడమి ఆర్మీ శిక్షణ**

నారాయణ్ పేట జిల్లా ప్రతినిధి, మే 20(తీన్మార్ న్యూస్): నారాయణ్ పేట జిల్లా, మక్తల్ నియోజకవర్గం ఉట్కూరు మండల పరిధిలోని నిడుగుర్తి గ్రామ పేద కుటుంబానికి చెందిన మీస గోపాల్, శారద దంపతులకు జన్మించిన ఎం.గణేష్ డిల్లీలో జరిగిన ఫిట్ ఇండియా నిర్వహించిన 400 మీటర్ల పరుగు పందెంలో మొదటి బహుమతి స్వర్ణం గెలుచుకున్నాడు. అత్యున్నత ప్రతిభతో తన గ్రామాన్ని యావత్ భారత దేశానికి పరిచయం చేశాడు. అలాగే వరంగల్ అగ్ని వీర్ డిఫెన్స్ అకాడమి ఆర్మీ శిక్షణ పొందుతున్నాడు. తన కోచ్ బాలు నాయక్ ద్వార సమాచారం అందుకుని పోటీల్లో వివిధ రాష్ట్రం నుంచి వచ్చిన వారితో పోటీలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి మొదటి బహుమతి సాధించడంతో జూన్ నెలలో 20 నుండి 25 వరకు నిర్వహించే అంతర్జాతీయ స్థాయిలో జరిగే పరుగు పందెం నకు ఎంపిక చేశారు. గణేష్ కు గ్రామస్తులు, వివేకా యూత్ సభ్యులు, మరియు బీజేపీ ఎంపీ అభ్యర్థి డికె అరుణమ్మ అభినందనలు తెలిపారు.



# అవిశ్వాసానికి సిద్ధమయిన ఎల్లారెడ్డి మునిసిపల్ చైర్మన్ పీఠం

కామారెడ్డి: ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్ పీఠం ప్రస్తుతం అవిశ్వాసానికి సిద్ధమైంది... మొదటిసారి మున్సిపల్ చైర్మన్ గా పదవిబాధ్యతలు స్వీకరించిన కుడుముల సత్యనారాయణ ఐదేళ్ల పదవీకాలం పూర్తికాకముందే అవిశ్వాసానికి రంగం సిద్ధమైంది. మరికాసేపట్లో అవిశ్వాస సమావేశానికి అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. టిఆర్ఎస్ పార్టీ నుంచి ఆ పార్టీ మాజీ ఎమ్మెల్యే జజాల సురేందర్ ఆశీర్వాదంతో చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన కుడుముల సత్యనారాయణ ఇటీవల కాలంలో ఆ పార్టీని వీడి అధికార కాంగ్రెస్ పార్టీలో చేరగానే మిగతా కౌన్సిలర్లు చైర్మన్ పై అవిశ్వాసానికి అవకాశం కల్పించాలని కోరుతూ గత నెల 24న జిల్లా కలెక్టర్ జితిష్ పాటిల్ ను కలిసి అవిశ్వాసం నోటీసులు అందజేశారు. దీంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈనెల 18వ తారీఖున మున్సిపల్ చైర్మన్ పై విశ్వాసం పెట్టేందుకు ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించనున్నారు. ఇప్పటికే చైర్మన్ పదవిని ఆశిస్తున్న ఓ నాయకుడు క్యాంపు ఏర్పాటు చేసారు. ఈ క్యాంపుకు తరలిన 11 మంది కౌన్సిలర్లు నేడు నిర్వహించే సమావేశానికి నేరుగా చేరుకొనున్నారు. చైర్మన్ కుడుముల సత్యనారాయణ పై మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్, కౌన్సిలర్లు గుర్రుగా ఉండడంతో ఈ అవిశ్వాసం నెగ్గడం ఖాయమని పలువురు భావిస్తున్నారు. కాగా ప్రస్తుత ఎమ్మెల్యే మదన్మోహన్ అండతో ఈ అవిశ్వాసాన్ని వీగేలా కుడుముల సత్యనారాయణ ప్రయత్నం చేస్తున్నట్లు సమాచారం. ఇందులో భాగంగా హైకోర్టు కి మున్సిపల్ చైర్మన్ వెళ్లిన లాభం లేకుండా పోయింది. అవిశ్వాసాన్ని వాయిదా వేయాలని వేసిన పిటిషన్ ని కోర్టు తిరస్కరించింది. అయితే వివరాలు తదుపరి తీర్పు వరకు వెల్లడించారాదాని తీర్పు ఇచ్చింది.× కాగా ఈ అవిశ్వాసం నెగ్గుతుందా వీగుతుందా అని వివిధ రాజకీయ పార్టీలతో పాటు మున్సిపల్ పరిధిలోని ప్రజలు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు.

# కన్న కూతురు భారమై.. కడతేర్చిన తల్లిదండ్రులు

**– కూతురి మానసిక స్థితి బాగా లేదని హత్య**
**– తల్లిదండ్రులను జైలుకు తరలించిన పోలీసులు**
**: వివరాలు వెల్లడించిన ఎస్పీ అఖిల్ మహాజన్**



సిరిసిల్ల: కూతురి మానసిక పరిస్థితి బాగాలేదని, ఆమె వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తల్లిదండ్రులే ఆమెను హత్యచేశారు. మానసిక స్థితి బాలేని ఆ కూతురికి సరైన వైద్యం చేయించక మూఢనమ్మకాలను నమ్మి కూతురి రోగం మరింత పెరిగి తల్లిదండ్రుల చేతిలో బలయిన ఈ ఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం నేరెళ్ల గ్రామంలో ఆదివారం జరిగింది. జిల్లాలోనే సంచలనం సృష్టించిన ఈ ఘటనలో తల్లిదండ్రులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్టు ఎస్పీ తెలిపారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వివరించారు. నేరెళ్ల గ్రామంలో చెప్యాల నరసయ్య, చెప్యాల ఎల్లవ్వ దంపతుల కూతురు ప్రియాంక ఈనెల 14న మరణించింది. ఆమె మరణంపై గ్రామస్తులకు అనుమానం రాగా గ్రామపంచాయతీ కార్యదర్శి రాజుకు ఈ విషయాన్ని వివరించారు. వెంటనే ఆయన పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించి, అనుమానంతో తల్లిదండ్రులను అదుపులోకి తీసుకొని విచారించారు. విచారణలో తమ కూతురు ప్రియాంకను తామే చంపామని తల్లిదండ్రులు ఒప్పుకున్నారు. నేరెళ్ల గ్రామానికి చెందిన నరసయ్య –ఎల్లవ్వల పెద్ద కుమార్తె ప్రియాంక ఏడేండ్లుగా మానసిక వ్యాధితో బాధపడుతుండగా ఆమెను ఆస్పత్రుల చుట్టూ తిప్పడంతోపాటు మూఢవిశ్వాసాలను నమ్మి పలువురి దగ్గరకు తీసుకువెళ్లి దంపతులు అప్పుల పాలయ్యారు. కొంతవరకు వ్యాధి నయం కావడంతో 2020లో పృథ్వి అనే వ్యక్తితో ఆమెకు వివాహం జరిపించారు. ఆమెకు 13నెలల కుమారుడు ఉన్నారు. కాగా, నెల రోజుల నుంచి ఆమె మానసిక వ్యాధి గతంలో లాగే మళ్లీ రావడంతో తల్లిదండ్రులు వెళ్లి ఆమెను నేరెళ్లకు తీసుకుని వచ్చారు. జిల్లాలోని ఓ దేవాలయానికి తీసుకెళ్లి మూడు రోజులు ఉంచినప్పటికీ ఏమాత్రం నయం కాకపోవడంతో ఇంటికి తీసుకువచ్చారు. ఆమె ఇంటికి వచ్చిందని తెలిసిన బంధువులు వచ్చి చూసి వెళ్లారు. ప్రియాంక అత్తింటి వారు తమ కుటుంబసభ్యులు, గ్రామస్తులను ఇష్టం వచ్చినట్టు దూషించడం, తమ కుమారుడిపై కూడా దాడి చేస్తుండటంతో పాటు అప్పులూ పెరిగిపోవడం ఆమె తల్లిదండ్రులు అన్నింటితో విసిగిపోయారు. దాంతో తమ కుమార్తె భారాన్ని వదిలించుకోవాలని నిర్ణయించుకొని.. ఈనెల 14న రాత్రి.. ప్రియాంక నిద్రిస్తున్న సమయంలో తాడుతో ఉరివేసి హత్య చేశారు. ప్రియాంక మానసిక స్థితి బాగోలేక ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుందని తల్లిదండ్రులు నమ్మించే ప్రయత్నం చేశారు. స్థానికులకు అనుమానం రావడంతో పంచాయతీ కార్యదర్శికి చెప్పగా ఆయన అక్కడికి చేరుకొని చూసి పోలీసులకు సమాచారం అందించారు. దాంతో పోలీసులు ఘటనా స్థలానికి వచ్చి ప్రియాంక తల్లిదండ్రులను అదుపులోకి తీసుకొని విచారించగా వారు హత్య చేసినట్టు ఒప్పుకున్నారు. మృతురాలి తల్లిదండ్రులు నరసయ్య, ఎల్లవ్వను అరెస్టు చేసి ఇద్దరినీ రిమాండ్‌కు తరలించామని ఎస్పీ అఖిల్ మహాజన్ వివరించారు. సమావేశంలో ఇంచార్జ్ సీఐ శ్రీనివాస్ ఎస్ఐ సుధాకర్ ఉన్నారు.

# నల్లమల ఎకో టూరిజం ప్రాజెక్ట్ తక్షణమేఆపాలి

**– నిర్ణయంపై ప్రభుత్వం పునరాలోచన చేయాలి.**
**– ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ విజ్ఞప్తి.**

హైదరాబాద్ మే 20: ఏకో టూరిజం పేరుతో నల్లమల అడవిని గాయం చేయడం మానుకోవాలని, తక్షణమే ఆ నిర్ణయాన్ని మానుకోవాలని ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ తెలంగాణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఇప్పటికే అడవులు కుచించుకు పోయి పచ్చదనం కనుమరుగై అనేక సమస్యలు ఎదురవుతున్నా ప్రభుత్వం ఏకో టూరిజం పేరుతో ముందుకు పోవడం పర్యావరణం పట్ల తన నిర్లక్ష్య వైఖరి తెలియజేస్తుందన్నారు. తాజా ప్రభుత్వ నిర్ణయం నల్లమలలో జీవవైవిధ్యాన్ని కూడా ధ్వంసం చేస్తుందని కౌన్సిల్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్సీ హెచ్ రంగయ్య, జాతీయ సలహాదారులు డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. నిన్నగాక మొన్న కరోనా విపత్తు చూసి కూడా అడవుల మనుగడ నష్టానికి పూనుకోవడం బాధాకరమన్నారు. ఒకపక్క ఐక్య రాజ్యాసమితి పర్యావరణ పరిరక్షణ కోసం మొత్తుకుంటున్నా దానికి భిన్నంగా ప్రభుత్వం ఇలాంటి ఆలోచన చేయడం సామాజిక భద్రత కంటే వ్యాపార దృక్పథం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. అంతేగాక ఎన్టి సిఏ (నేషనల్ టైగర్స్ కన్సర్వేషన్ ఆథారిటీ), నేషనల్ వైల్డ్ లైఫ్ బోర్డు, జాతీయ పర్యావరణ –అటవీ అనుమతులు లేకుండా, చట్టంలో లొసుగులతో స్థానిక తెగలతో తీర్మాణం చేసుకొని ముందుకు పోవడం పర్యావరణ సమస్యను మరింత జఠిలం చేయడమే అవుతుందని వారు విమర్శించారు. దశాబ్దాలుగా ప్రకృతి పగబడుతున్నా పట్టించుకోకుండా . ..నల్లమల అడవిలోని సలేశ్వరం ఆలయ భక్తుల పేరుతో సమాజానికి మరణ శాసనాన్ని లిఖించవద్దని, ప్రభుత్వానికి, అటవీ శాఖకు వారు విజ్ఞప్తి చేశారు.

# కొనుగోలు కేంద్రాల్లో దళారులు..?

**– తడిసిన ధాన్యం కొనుగోలు చేస్తామని రైతులకు ఎర**
**– పట్టించుకోని అధికారులు**




మల్హార్ రావు: ప్రభుత్వం రైతులకు మద్దతు ధర ఇవ్వాలని పిఏసిఎస్,డిసిఎంఎస్ ద్వారా మండలంలో 22 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది. ఆరుగాలం కష్టపడి పండించిన రైతులు ధాన్యాన్ని అమ్ముకోవడానికి రైతులు కొనుగోలు కేంద్రాల్లో పోశారు.అయితే రైతుల ధాన్యం సిబ్బంది విక్రయిస్తున్న నేపథ్యంలో ప్రకృతి రైతన్నలను పగబట్టడంతో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఆరబోస్తూ తిప్పలు పడుతున్నారు. ఇదే అదునుగా భావించిన ప్రయివేటు వడ్ల వ్యాపారులు మండలంలోని తాడిచెర్ల, మల్లారం, పెద్దతూ%శీ%డ్ల గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాల వద్దకు గుట్టుచప్పుడు కాకుండా చేరుకొని మేము మీ ధాన్యాన్ని క్వింటాలుకు రూ.1800 లకు కొనుగోలు చేస్తాం, డబ్బులు నగదు ఇస్తామని రైతులను ప్రలోభాలకు గురి చేస్తున్నట్లుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి.అయితే ప్రయివేటు దళారులు ప్రతి సంవత్సరం కొనుగోలు కేంద్రాల పరిధిలోకి వెళ్లి ధాన్యం సేకరించడం పరిపాటిగా మారింది. దళారులు ఎక్కువగా మధ్యాహ్నం లేదా రాత్రి వేళల్లో కేంద్రాల వద్దకు చేరుకొని రైతులకు మాయమాటలు చెప్పి తక్కువ ధరకు ధాన్యం కొనుగోలు చేసి లక్షలు కొల్లగొడుతున్నారు. ప్రభుత్వం క్వింటాలకు రూ.గ్రేడ్ ఏ కు రూ.2.180, గ్రేడ్ బికి రూ.2.150 మద్దతు ధర ఇస్తోంది. దీన్ని బట్టి చూస్తే రైతు క్వింటాల్‌కు రూ.300 నుంచి రూ.400 వరకు నష్టపోయే అవకాశం ఉంది.కొనుగోలు కేంద్రాల వద్దకు దళారులు రావద్దని ఆదివారం తాడిచెర్లలో ఓ రైతు దళారితో వాగ్వాదానికి దిగిన విషయం తెలిసిందే. అలాగే కొందరు దళారులు గత రబీ సీజన్ లో వందలాది లారీల ధాన్యం కొనుగోలు చేసి వచ్చిన లాభాన్ని పంపకాల్లో తేడా వచ్చి బజారుకెక్కిన విషయం విదితమే.ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరించడానికి పంపిన బార్దన్ సైతం ఓ కొనుగోలు కేంద్రం నిర్వాహకుడు ప్రయివేటు దళారులకు సరఫరా చేస్తున్నట్లుగా బహిరంగంగానే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎది ఏమైనా రైతుల నట్టేట ముంచుతున్న దళారుల భరతం పత్తి దళారులకు సహకరిస్తున్న నిర్వాహకులు,సిబ్బందిపై ఉన్నతాధికారులు పర్యవేక్షణ చేసి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# ప్రయివేటు విద్యా సంస్థల్లో ఫీజులను నియంత్రించాలి

**– మండల విద్యా అధికారులను, భోధన, బోధనేతర సిబ్బందిని వెంటనే నియమించాలి**
**– నాణ్యమైన విద్యా ప్రమాణాల పెంపుకు లోక్ సత్తా పార్టీ డిమాండ్**

హైదరాబాద్ మే 20 : నానాటికీ దిగజారి పోతున్న విద్యా ప్రమాణాలను పెంపొందించి విద్యార్థినీ, విద్యార్థుల భవిష్యత్తును ఉజ్వలంగా తీర్చి దిద్దేలా వచ్చే విద్యా సంవత్సరానికి గాను చేపట్టే ప్రణాలికలను ప్రకటనలతో సరిపెట్టకుండా, మొక్కుబడిగా కాకుండా నాణ్యమైన విద్యా ప్రమాణాలు అందించే విధంగా పటిష్ట కార్యాచరణను ప్రభుత్వం వెంటనే ప్రకటించి అమలుకు శ్రీకారం చుట్టాలని లోక్ సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాసు డిమాండ్ చేశారు. ఈ రోజు రాష్ట్ర కార్యాలయంలో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి అధ్యక్షత వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పై విధంగా స్పందించారు. ప్రయివేటు విద్యా సంస్థల్లో ఫీజులు అధికంగా వసూలు చేయడం వల్ల తల్లి దండ్రులకు భారం అవుతొందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే రాష్ట్ర ఫీజుల నియంత్రణ కమిటీని పునరుద్ధరించి తల్లిదండ్రులకు భారం లేకుండా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కొత్తగా రాష్ట్రంలోని 203 గ్రామ పంచాయతీల్లో ప్రాథమిక పాఠశాలలను ప్రారంభించుకోవడం శుభ పరిణామమని ఆయన అన్నారు. ఖాళీలుగా వున్న మండల విద్యా ధికారులను మరియు భోధన, బోధనేతరుల సిబ్బందిని విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే వెంటనే నియమించి విద్యా ప్రమాణానాలను పెంచాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. త్వరలో రాష్ట్రంలోని పాఠశాలల పనితీరుపై, తీసుకోవాల్సిన చర్యలపై తగు నివేదికను రూపొందించి ప్రభుత్వానికి అందజేస్తామని తుమ్మనపల్లి స్పష్టం చేశారు. విద్యా ప్రమాణాల మెరుగుకు లోక్ సత్తా పార్టీ చేపట్టే కార్యక్రమాల నిర్వహణకు ఒక బృందాన్ని వంశీ ప్రసాద్ కన్వీనర్ గా , సభ్యులుగా శివరామ కృష్ణా, రాజీవ్, శ్యామ్, వరుణ్ లు సేవలు అందిస్తారని సమావేశం పేర్కొంది. ఇంకా ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మెట్ల జగన్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస వర్మ, కారదర్శులు సరోజాదేవి, మల్లాది కిషోర్, సుబ్రమణ్యం, వేంకటేశ్వర రావు, సాయి తదితరులు పాల్గొన్నారు.

# బెర్తుల కోసం లాబీయింగ్

హైదరాబాద్: రేవంత్‌రెడ్డి కేబినెట్‌లో బెర్తల కోసం అప్పుడే లాబీయింగ్ మొదలైందా? చోటు దక్కని సీనియర్లు ఈసారి మంత్రి పదవులపై కన్నేశారా? దీనికోసం ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోవాలని భావిస్తున్నారా? వివిధ జిల్లాల నుంచి కీలక నేతలు రేసులో ఉన్నారా? తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం కాంగ్రెస్ పెద్దలతో పలువురు సీనియర్లు మంతనాలు జరిపినట్టు సమాచారం. కాకపోతే లోక్‌సభ ఎన్నికల ఫలితాలు తర్వాత ఈ అంశం ఓ కొలిక్కిరావచ్చని తెలుస్తోంది. అంతా అనుకున్నట్లు జరిగితే జూన్ చివరలో కేబినెట్ విస్తరణ ఉంచవచ్చనే సంకేతాలు లేకపోలేదు. ఈసారి ఏ జిల్లాకు ప్రాధాన్యత ఇస్తారనేది తెలంగాణ కాంగ్రెస్‌లో హాట్ హాట్‌గా చర్చ జరుగుతోంది. రాజ్యాంగం పద్ధతి ప్రకారం సీఎంతో కలిసి 18 మందికి మించరాదు. ప్రస్తుతం ముఖ్యమంత్రితో కలిసి 12 మంది మంత్రులున్నారు. మరో ఆరుగురు ఛాన్స్ ఉందన్నమాట. హైదరాబాద్, రంగారెడ్డి, నిజామాబాద్, ఆదిలాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాలకు ఛాన్స్ ఇవ్వనున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. బీసీ, ముదిరాజ్, మైనార్టీ వర్గాలతో కలిసి మొత్తం ఆరుగురికి అవకాశం ఇవ్వడం ఖాయం. లోక్‌సభ ఎన్నికల ఫలితాలు, ఎమ్మెల్యేల పనితీరు ఆధారంగా పదవులు ఉంటాయని గతంలో కాంగ్రెస్ ముఖ్యనేతలు చెప్పుకొచ్చారు. సరైన పనితీరు కనబరచని మంత్రులకు ఉద్వాసన పలికే అవకాశాలు లేకపోలేదని అంటున్నారు. రేవంత్ కేబినెట్‌లో ఖమ్మం నుంచి ముగ్గురు మంత్రులున్నారు. నల్గొండ, వరంగల్, కరీంనగర్ నుంచి ఇద్దరేసి మంత్రులున్నారు. ఖమ్మం నుంచి భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరావు ఉన్నారు. నల్గొండ నుంచి ఉత్తమ్‌కుమార్, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, వరంగల్ నుంచి కొండా సురేఖ, సీతక్క, కరీంనగర్ నుంచి పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు ఉన్నారు. ఇక హైదరాబాద్ నుంచి కాంగ్రెస్ తరపున ఎమ్మెల్యేలు ఎవరు లేరు. బీఆర్ఎస్ నుంచి ఎవరైనా వస్తే వారికి ఛాన్స్ ఇచ్చే అవకాశం ఉందంటున్నారు. ఇక రంగారెడ్డి జిల్లా విషయానికొస్తే పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ఈ రేసులో ఉన్నారు. ఈ వ్యవహారమంతా స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే జరగనున్నట్లు తెలుస్తోంది. షెడ్యూల్ ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలు జులైలో జరగాలి. కానీ ఆ సమయంలో జరిగే ఛాన్స్ లేదు. ఎందుకంటే రైతుబంధు పథకానికి నిధులు ఆగస్టులో వేస్తామని రేవంత్ సర్కార్ చెప్పింది. ఆ లెక్కన చూస్తే సెప్టెంబరులో స్థానిక సంస్థలకు ఎన్నికలు జరగడం ఖాయమని పలువురు నేతలు చెబుతున్నమాట.

# స్వాతి ఎపిసోడ్ లో రోజుకో ట్విస్ట్



న్యూఢిల్లీ: ఆమ్‌ఆద్మీ ఎంపీ స్వాతి మలివాల్ ఎపిసోడ్లో ఢిల్లీ పోలీసులు దూకుడు పెంచారు. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈ కేసులో.. సీఎం కేజ్రీవాల్ పర్సనల్ సెక్యూరిటీ బిభవ్ కుమార్‌ను అదుపులోకి తీసుకున్నారు. బిభవ్ కుమార్ తనపై దాడి చేశాడని స్వాతి మలివాల్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా పోలీసులు అయన్ను అరెస్ట్ చేశారు. స్వాతి మలివాల్ మెడికల్ రిపోర్టులు విడుదల చేసింది ఎయిమ్స్. స్వాతి శరీరంపై పలుచోట్ల గాయాలున్నట్టు పోలీసులకు రిపోర్ట్ సమర్పించింది. ఎడమ కాలు, కుడి చెంపపై గాయాలు ఉన్నాయని వెల్లడించింది. ముఖంపై గాయాలతో పాటు శరీరం లోపల కూడా గాయాలు కనిపిస్తున్నాయని వెల్లడించారు.తనపై దాడి జరిగిం దన్న స్వాతి మలివాల్ ఆరోపణలకు ఈ వైద్య నివేదిక బలం చేకూర్చే విధంగా ఉంది. విచారణలో భాగంగా ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఇంటికి పోలీసులు వెళ్లారు. దాడి ఘటనకు సంబంధించి సీన్ రీకన్స్ట్రక్షన్ చేసినట్లు తెలుస్తోంది. మరోవైపు స్వాతీ మలివాల్ కు సంబంధించిన వీడియో రిలీజ్ చేసింది ఆమ్ ఆద్మీ పార్టీ. ఢిల్లీ ముఖ్య మంత్రి కేజ్రీవాల్ ఇంటినుంచి ఆమెను భద్రతా సిబ్బంది బయటకు తీసుకొస్తున్న వీడియో ఇది. ఇందులో పోలీసులు, సెక్యూరిటీ అధికా రులు ఆమెను బయటకు తీసుకొస్తున్నారు. ఈ వీడియోలో వారి నుంచి విడిపించుకునేందుకు స్వాతి ప్రయత్నిస్తున్నట్టు కనబడు తోంది.మే 13న సీఎం ఇంట్లో తనపై దాడి జరిగిందని, తనకు గాయాలు అయ్యాయని మలివాల్ ఆరోపించారు. సీఎం కేజ్రీవాల్?ను కలిసేందుకు వెళ్లిన తనపై.. ముఖ్యమంత్రి సహాయకుడు బిభవ్ కుమార్ తనను కాలితో తన్నాడని, బూతులు తిట్టాడని ఈఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. ఈ దాడిలో తన బట్టలు కూడా చిరిగిపోయాయని, తలకు, కాలికి తీవ్రగాయ మైందని పేర్కొంది. స్వాతీ మాలీవాల్పై దాడి ఘటన నిరాధారమైందని దిల్లీ మంత్రి ఆతిశీ అన్నారు. అపాయింట్‌మెంట్ లేకుండానే సీఎం నివాసానికి స్వాతి మాలీవాల్ వచ్చారని తెలిపారు. కేజ్రీవాల్‌ను కలవాలని స్వాతి పట్టు బట్టగా, ఆయన బిజీగా ఉన్నారని బిభవ్ కుమార్ చెప్పారన్నారు ఆతిశీ. ఆమె అరుస్తూ లోపలికి వెళ్లేందుకు ప్రయత్నిం చారని.. బిభవ్ కుమార్‌పై బెదిరింపులకు దిగినట్లు కనబడుతోందని చెప్పారు. తనను దారుణంగా కొట్టారని స్వాతి ఆరోపిస్తుంటే, వీడియోలో మాత్రం అందుకు విరుద్ధంగా ఉందని తెలిపారు ఆతిశీ. దీనిపై ఎలాంటి పరిణామాలు చోటు చేసుకుంటాయో అన్న అనుమానాలు రాజకీయం గా తీవ్ర ఆసక్తిని రేకెత్తిస్తోంది.

# 40 శాతం ఫిట్‌మెంట్‌తో పీఆర్సీ అమలు చేయాలి

**– ఎస్టీయూ ప్రధాన కార్యదర్శి సదానందంగౌడ్**




హైదరాబాబాద్: ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే 40 శాతం ఫిట్‌మెంట్‌తో రెండో పీఆర్సీని అమలు చేయాలని స్టేట్ టీచర్స్ యూనియన్ (ఎస్టీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి సదానందంగౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం హైదరాబాద్‌లోని ఎస్టీయూ భవన్‌లో ఆ సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బి రవి అధ్యక్షతన రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సదానందంగౌడ్ మాట్లాడుతూ జాతీయ ఉపాధ్యాయ విద్యామండలి (ఎన్‌సీటీఈ) నుంచి టెట్‌పై సానుకూలమైన వివరణ రావడంతోపాటు ఎస్జీటీలకు టెట్ నుంచి మినహాయింపునిస్తూ హైకోర్టు ఉత్తర్వులిచ్చిన నేపథ్యంలో వెంటనే ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ, పంచాయతీరాజ్ ఉపాధ్యాయులకు ఉమ్మడి సర్వీస్ నిబంధనల్లేక, పర్యవేక్షణాధికారి పోస్టులు భర్తీ కాక విద్యాశాఖలో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. సమస్యను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఉపాధ్యాయ, ఉద్యోగులకు శాపంగా మారిన 317 జీవోపై ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఇప్పటికే నాలుగు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయని, కనీసం రెండు వెంటనే విడుదల చేయాలని చెప్పారు. వచ్చే విద్యా సంవత్సరంలో విద్యా వాలంటీర్లు, పాఠశాల పారిశుధ్య కార్మికులను నియమించాలని కోరారు. ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొన్న మేరకు సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ–కుబేర్‌లో పెండింగ్‌లో ఉన్న వివిధ రకాల బిల్లులను వెంటనే చెల్లించాలన్నారు. అన్ని రకాల గురుకుల, ఆశ్రమ, మోడల్ స్కూళ్లలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ట్రెజరీల ద్వారా వేతనాలు చెల్లించాలనీ, వారికి బదిలీలు, పదోన్నతులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి ఆట సదయ్య, సంఘ మాస పత్రిక చీఫ్ ఎడిటర్ ఎల్ఎం ప్రసాద్, నాయకులు జుట్టు గజేందర్, ఎం రంగారావు, శ్రీధర్ రావు, పోల్ రెడ్డి ఆర్ సుధాకర్ రెడ్డి, నర్సింహా రెడ్డి, మాతంగి శంకర్, బి రవీంద్ర, శ్రీనివాస్ రెడ్డి, కృష్ణా రెడ్డి, శీతల్ చౌహాన్, ప్రేమ్ కుమార్‌తోపాటు 33 జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

# రెండు లక్షల ఉద్యోగాల దిశగా చర్యలు

**– పట్టభద్రులను నడిరోడ్డు మీద వదిలేసిన పల్లా : మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి**
**– వరంగల్, ఖమ్మం, నల్లగొండ నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి.. తీన్మార్ మల్లన్నను గెలిపించాలి**




కోదాడ: కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రకటించిన రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తుందని, ఆ దిశగా కసరత్తు మొదలు పెట్టిందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మాజీ ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి పట్టభద్రులను నడిరోడ్డు మీద వదిలేశారని తెలిపారు. వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపును కోరుతూ.. ఆదివారం సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలోని ఎమ్మెల్యే పద్మావతి నివాసంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మంత్రి మాట్లాడారు. రాజ్యాంగాన్ని రద్దు చేస్తాం.. 400 సీట్లు ఇవ్వండి అంటూ ప్రచారం చేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీకి పట్టభద్రులు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ హక్కులను కాలరాసేందుకు బీజేపీ ప్రయత్నిస్తుందని ఆరోపించారు. మరో పార్టీ అభ్యర్థి ప్రశ్నించే గొంతుక అంటూ ప్రచారం చేస్తున్నారని, అసలు ఎమ్మెల్సీ ఎన్నికలు రావడానికి కారణం వారు కదా అని ప్రశ్నించారు. ఆరేండ్ల పాటు పట్టభద్రులకు అండగా ఉండాలని పల్లా రాజేశ్వర్‌రెడ్డిని గెలిపిస్తే మూడేండ్లలోనే రాజీనామా చేసి పట్టభద్రులను నడిరోడ్డు మీద వదిలేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడు ఉమ్మడి జిల్లాల్లోని 34 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 32 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఉన్నారని, బలమైన క్యాడర్ కాంగ్రెస్‌కు ఉందన్నారు. అయినప్పటికీ కాంగ్రెస్ కార్యకర్తలు నిర్లక్ష్యం వహించకుండా పట్టభద్రులను కలిసి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేయాలన్నారు. ఇండియా కూటమిలో భాగంగా సీపీఐ(ఎం), సీపీఐ మద్దతు ఇస్తున్నందుకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పద్మావతి, సామేలు, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి సీహెచ్ లక్ష్మీనారాయణరెడ్డి, జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్నయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పల్లా మీదే గెలుపు బాధ్యతలు...



వరంగల్: జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎలక్షన్ సవాల్ గా మారింది. తన అనుచరుడైన ఏనుగుల రాకేశ్ రెడ్డికి గ్రాడ్యుయేట్స్ టికెట్ ఇప్పించుకోగా.. తమ సన్నిహితులకు టికెట్ ఇప్పించుకోవాలని ఆశపడిన బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు తీవ్ర నిరాశలో పడ్డారు. దీంతో ఆయనకు పెద్దగా సపోర్ట్ చేయడం లేదనే ఆరోపణలున్నాయి. ఇటీవల నిర్వహించిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ రివ్యూ మీటింగ్ తోనే పార్టీలో అంతర్గత విభేదాలు బయటపడగా.. ఇప్పుడు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ గెలుపు భారమంతా పల్లా రాజేశ్వర్ రెడ్డిపైనే పడింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ముఖ్య నేతలంతా సహాయ నిరాకరణ చేస్తుండటంతో పల్లా కూడా తనకున్న అనుభవంతో క్షేత్రస్థాయిలో కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. అసెంబ్లీ ఎన్నికల ముందు వరకు బీజేపీలో కొనసాగిన ఏనుగుల రాకేశ్ రెడ్డి వరంగల్ వెస్ట్ టికెట్ ఆశించి భంగపడిన విషయం తెలిసిందే. ఆ తరువాత నాటకీయ పరిణామాల నడుమ రాకేశ్ రెడ్డిని పల్లా రాజేశ్వర్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలోకి తీసుకెళ్లారు. ఆ సమయంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా ఆయనకు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ హామీ ఇచ్చారు. ఇదిలాఉంటే ఆయనకు హామీ ఇచ్చిన సమయంలో సైలెంట్ గా ఉన్న కొందరు నేతలు పల్లా రాజేశ్వర్ రెడ్డి తన ఎమ్మెల్సీ పదవికి రాజీమానా చేసిన తరువాత తెర మీదకు వచ్చారు. ఎమ్మెల్సీ టికెట్ తనకే కేటాయించాలంటూ పట్టుబట్టారు. ఇందులో ప్రధానంగా దివ్యాంగుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ వాసుదేవరెడ్డి, మాస్టర్ జీ విద్యాసంస్థల అధినేత సుందర్ రాజ్ యాదవ్ ఉన్నారు. వారితో పాటు పల్లె రవికుమార్, దూదిమెట్ల బాల్ రాజ్ లాంటి వాళ్లు కూడా టికెట్ టికెట్ ఆశించగా వారంతా ఇప్పుడు నిరాశలో పడ్డారు. వరంగల్ వెస్ట్ మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, మాజీ మంత్రి దయాకర్ రావు పైరవీతో టికెట్ కోసం ప్రయత్నం చేశారు. రాకేశ్ రెడ్డి బీఆర్ఎస్ లోకి రావడం, అందులోనూ ఎమ్మెల్సీ టికెట్ దక్కించుకోవడం ఇష్టం లేని దాస్యం, పెద్ది, ఎర్రబెల్లి అభ్యర్థిని మార్చాల్సిందిగా కేటీఆర్ పై ఒత్తిడి తెచ్చారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి మాత్రం ఇచ్చిన మాట ప్రకారం రాకేశ్ రెడ్డి అభ్యర్థిత్వాన్ని సమర్థించుకుంటూ వచ్చారు. చివరకు కేసీఆర్, కేటీఆర్ ను ఒప్పించి, అసంతృప్త నేతలకు సర్ది చెప్పారు. దీంతో రాకేశ్ రెడ్డి అభ్యర్థిత్వంపై విముఖత చేసిన నేతలంతా ఇప్పుడు సహాయ నిరాకరణ చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే రెండ్రోజుల కిందట తెలంగాణ భవన్ లో నిర్వహించిన మీటింగ్ కు కూడా గైర్హాజరయ్యారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నేతలను కాదని, తన అనుచరుడికి టికెట్ ఇప్పించుకున్న పల్లా రాజేశ్వర్ రెడ్డికి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నిక సవాల్ గా మారింది. ఇప్పటికే సిట్టింగ్ ఎమ్మెల్సీగా ఉన్న ఆయన రాజీనామా చేయగా.. ఇప్పుడు గ్రాడ్యుయేట్ భారాన్నంతా తన భుజాలపైనే వేసుకున్నారు. ఉమ్మడి నల్గొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల్లోని ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్, కాలేజీలు, ఉద్యోగ సంఘాల నేతలతో పల్లా మంతనాలు జరుపుతున్నారు. నియోజకవర్గాల కేంద్రాల వారీగా మీటింగులు నిర్వహిస్తూ పట్టభద్రుల మద్దతు కోరే ప్రయత్నం చేస్తున్నారు. జనగామ నియోజకవర్గ కేంద్రంలో మీటింగ్ పూర్తి చేయగా.. ఆ తరువాత ప్రతి నియోజకవర్గంలో సమావేశాలు నిర్వహించేందుకు రెడీ అవుతున్నారు. గత రెండు పర్యాయాలు నెగ్గిన అనుభవం ఆయనకు ఉండగా.. లోటుపాటులను సమీక్షించుకుంటూ రాకేశ్ రెడ్డి విజయానికి బాటలు వేసే ప్రయత్నం చేస్తున్నారు. మరో వైపు రాకేశ్ రెడ్డి కూడా తనకున్న పరిచయాల మేరకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. గతంలో బీజేపీలో పని చేసిన సమయంలో యూత్ కు ఆయన ఎక్కువ దగ్గర కాగా.. వారందరినీ మళ్లీ తన గాడికి తెచ్చుకునేందుకు ప్రణాళికలు రచిస్తున్నారు. ఇదిలాఉంటే ఓ వైపు క్షేత్రస్థాయిలో బీఆర్ఎస్ నేతలు సపోర్ట్ లేకపోవడం, పల్లా ఒంటరి పోరు రాకేశ్ రెడ్డికి విజయాన్ని ఏమేరకే అందిస్తాయో చూడాలి.

# నయీంనగర్ నాలా పనులకు అధికారులు డెడ్ లైన్

కరీంనగర్, : ఓరుగల్లు నగరంలోని వరంగల్?కరీంనగర్ హైవేపై కీలకమైన నయీంనగర్ నాలా పనులకు అధికారులు డెడ్ లైన్ ఫిక్స్ చేశారు. దాదాపు రూ.90 కోట్ల నిధులతో నయీంనగర్ నాలా డెవలప్ మెంట్, బ్రిడ్జి పనులకు శ్రీకారం చుట్టగా, జూన్ 15లోగా వర్క్స్ అన్నీ కంప్లీట్ చేయాలని టార్గెట్ పెట్టుకున్నారు. ఇప్పటికే దానికి సంబంధించిన పనులు స్టార్ట్ కాగా, అధికారులు నిర్దేశించుకున్న ప్రకారం ఇంకా నెల రోజుల సమయం మాత్రమే ఉంది. ఓ వైపు అకాల వర్షాలు దంచుతుండటంతో తరచూ పనులకు ఆటంకం కలుగుతోంది. దీంతో వర్షాకాలం ప్రారంభమయ్యే నాటికి నయీంనగర్ నాలా డెవలప్ పనులు పూర్తవుతాయో లేదోననే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. గ్రేటర్ వరంగల్ నగరంలో హనుమకొండ పరిధిలోని నయీంనగర్ నాలా ఆక్రమణల పుణ్యమాని ఇరుకుగా మారింది. దీంతో వర్షాలు పడినప్పుడల్లా వడ్డేపల్లి చెరువు నుంచి వచ్చే వరద నీటితో ఆ చుట్టు పక్కల ప్రాంతాలన్నీ జలమయం అవుతున్నాయి. వందల కాలనీలు నీట మునిగి జనాలు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుంది. ఈ క్రమంలోనే గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల సమయంలో అప్పటి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ 2021 ఏప్రిల్ 12న వరంగల్ నగర పర్యటనకు వచ్చారు. వందల కోట్ల విలువైన పనులకు శంకుస్థాపన చేశారు. అందులో ప్రధానంగా నయీంనగర్ బ్రిడ్జి పునర్నిర్మాణంతో పాటు నాలా రిటైనింగ్ పనులు కూడా ఉన్నాయి. శంకుస్థాపన చేసిన బీఆర్ఎస్ నాయకులు ఆ పనులపై పెద్ద శ్రద్ధ పెట్టకపోవడంతో ఎక్కడిపనులు అక్కడే నిలిచిపోయాయి. శంకుస్థాపన చేసి మూడేండ్లు దాటినా నయీంనగర్ నాలా డెవలప్ మెంట్ పనులకు మోక్షం కలగలేదు. కాగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పనుల్లో కదలిక వచ్చింది. నయీంనగర్ నాలా సమీపంలోనే నివాసం ఉండే, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రత్యక్షంగా సమస్యను ఎదుర్కొన్న అనుభవం ఉండటంతో నాలా పనులపై స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఈ మేరకు వరదముంపు చర్యల్లో భాగంగా రూ.90 కోట్ల నిధులు కేటాయించి, ఫిబ్రవరి 7న పనులకు శంకుస్థాపన చేశారు. నయీంనగర్ నాలా విస్తరణ, ఆక్రమణల తొలగింపు, ఇరువైపులా రిటైనింగ్ వాల్స్ కట్టే పనులకు శ్రీకారం చుట్టారు. వివిధ పర్మిషన్లు పూర్తయిన తరువాత ఏప్రిల్ 5న బ్రిడ్జిని కూల్చి వేయించారు. అదే కాల్వలో తాగునీటి సరఫరా వ్యవస్థకు సంబంధించిన పైపులైన్లు ఉండగా.. రూ.7 కోట్లు పునరుద్ధరించారు. రూ.8.5 కోట్లతో కొత్త బ్రిడ్జి పనులు చేపట్టారు. జూన్ నెలలో వర్షాలు ప్రారంభమవుతాయనే ఉద్దేశంతోనే ఆలోగానే నాలా రిటైనింగ్ వాల్స్, బ్రిడ్జి పనులు పూర్తి చేయాలని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. దీంతో అధికారులు నాలా పనులను నాలుగు యూనిట్లుగా విడగొట్టారు. రాజాజీ నగర్ బ్రిడ్జి ఏరియా, నయీంనగర్ నాలా బ్రిడ్జి, చైతన్య కాలేజీ నుంచి బొక్కలగడ్డ బ్రిడ్జి, కేయూ రోడ్డులోని హనుమాన్ నగర్ బ్రిడ్జి వద్ద పనులను యూనిట్లుగా విభజించి ఎక్కడికక్కడ ఇన్చార్జులను నియమించారు. ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, గ్రేటర్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే పర్యవేక్షిస్తూ పనులు చేయిస్తున్నారు.

కానీ ఇటీవల కురుస్తున్న అకాల వర్షాలు నాలా పనులకు అడ్డంకిగా మారుతున్నాయిఅకాల వర్షాలతో పనులకు ఆటంకాలు కలుగుతుండగా.. అధికారులు నిర్ణయిం చుకున్న డెడ్ లైన్ మాత్రం దగ్గర పడుతోంది. దీంతోనే నిర్దేశిం చుకున్న సమయంలోగా పనులు పూర్తవుతాయో లేదోననే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఒక వేళ పనులు అసంపూర్తిగా ఆగిపోతే గతేడాది మాదిరిగానే ఈసారి కూడా వరంగల్ నగరం ముంపునకు గురయ్యే ప్రమాదం ఉంది. కాగా ఇంకో నెల రోజుల సమయం మాత్రమే ఉండగా.. ఆలోగా పనులు పూర్తి చేయడంలో అధికారులు సక్సెస్ అవుతారో లేదో చూడాలి.

# 90 రోజుల దినదినగండమేనా..?

హైదరాబాద్, : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మూడు నెలలు మాత్రమే గడువు ఉంది. ఈ గడువు లోపు చాలా పనులు చేయాల్సి ఉంది. ముఖ్యంగా తెలంగాణ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన గ్యారంటీలను అమలు చేయాల్సి ఉంది. అతి పెద్ద హామీ రైతు రుణమాఫీ. ఆగస్టు 15వ తేదీలోపు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. అయితే విపక్షాల ట్రాప్ లో పడి చేశారా? లేదా వాస్తవంగా హామీ అమలు చేస్తారో తెలియదు కానీ రేవంత్ అయితే గట్టిగానే హామీ ఇచ్చారు. ఎలాగంటే ఏ ప్రాంతానికి వెళితే ఆ ప్రాంతంలో ఉన్న ప్రసిద్ధమైన దేవుళ్ల మీద ఒట్టు వేసి మరీ చెప్పారు. మరి పార్లమెంటు ఎన్నికల కోసమే చేశారా? లేక నిజంగానే హామీని అమలు పర్చాలన్న నిశ్చయంతోనే చేశారా? అన్నది మాత్రం తెలియదు. ఎందుకంటే తెలంగాణ రాష్ట్ర ఖజానా పరిస్థితి బాగా లేదని కాంగ్రెస్ నేతలే చెబుతున్నారు. రెండు లక్షల రుణ మాఫీ చేయాలంటే వేల కోట్ల రూపాయలు అవసరం. దీని సాధ్యాసాధ్యాల మీద అనేక అనుమానాలు తలెత్తుతున్నాయి. విడతల వారీగా చేస్తారా? లేక ఒక్కసారిగా మాఫీ చేస్తారా? అన్నది మాత్రం ఇంకా ప్రభుత్వం నుంచి క్లారిటీ లేదు. అయితే రేవంత్ రెడ్డి నిన్నటి నుంచే ఆదాయం వచ్చే శాఖల ఉన్నతాధికారులతో సమీక్షించడం కూడా ఇందులో భాగమే. ఎక్సైజ్, రిజిస్ట్రేషన్ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించాల్సి రావడం కూడా ప్రధానంగా ఆదాయ మార్గాలను అన్వేషించడం కోసమేనని అన్న సంగతి అందరికీ తెలిసిందే. ఆగస్టు 15వతేదీలోపు రుణమాఫీ చేయకపోతే విపక్షాల నుంచి తీవ్ర స్థాయిలో విమర్శలు తప్పవు. జనం కూడా ఇక నమ్మలేని పరిస్థితి నెలకొంటుంది. అలా రేవంత్ రెడ్డి పార్లమెంటు ఎన్నికల్లో తాము రైతు రుణ మాఫీ చేస్తానని ఖచ్చితంగా చెప్పడంతో రైతులు కొంత ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ వైపునకు మొగ్గు చూపే అవకాశముందంటున్నారు. ఇక ఐదు వందల రూపాయలు బోనస్ ఇచ్చి మరీ పంటలను కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. అదిచేయాలన్నా ఖజానాలో కూడా కాసులు అవసరమే. ఇక మహిళలకు నెలకు రెండు వేల ఐదు వందల రూపాయలు ఇస్తామని కూడా చెప్పిన హామీ అమలు కాకపోయినా కొంత వ్యతిరేకత వ్యక్తమవుతుంది. ఇంకో ప్రధాన సమస్య ఇప్పటికే బీజేపీ తెలంగాణలో ప్రభుత్వం ఆగష్టు సంక్షోభం ఉంటుందని చెబుతుంది. పార్లమెంటు ఎన్నికల ఫలితాల తర్వాత తమ వైపునకు పాతిక మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు వస్తున్నారని బీజేపీ రాజ్యసభ సభ్యుడు కె.లక్ష్మణ? వ్యాఖ్యానించడంపై కూడా రాజకీయంగా చర్చ జరుగుతుంది. ఇలా రేవంత్ కు రానున్న మూడు నెలలు గడ్డు కాలమేనని చెప్పాలి. ఎందుకంటే ఇచ్చిన హామీలు అమలు కావాలి. తన పట్ల ప్రజల్లో నమ్మకం పెరగాలి. నాయకుల్లోనూ తన నాయకత్వం పట్ల విశ్వాసం పెరగాలి. అలా జరగకపోతే కొన్ని రకాలైన రాజకీయ ఇబ్బందులు తలెత్తే అవకాశముందన్న విశ్లేషణలు వెలువడుతున్న నేపథ్యంలో రేవంత్ ఈగండం నుంచి ఎలా బయటపడతారన్నది ఆసక్తికరంగానే మారింది.

# తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొని తీరాల్సిందే...

### మాజీ ఎంపి బోయినిపల్లి వినోద్ కుమార్ ...

హైదరాబాద్: రేవంత్ ప్రభుత్వం ఆరో మాసం లోకి ప్రవేశించింది. మొదటి ఆరు మాసాలు చాలా కీలకం. ఎవరికైనా గ్రేడింగ్ ఇవ్వాలంటే మొదటి ఆర్ నెలలు ముఖ్యమైనవి. రేవంత్ రెడ్డి ఈ ఆరునెలల్లో తన ఫ్లాగ్ షిప్ ప్రోగ్రాం అని చెప్పుకోవడానికి ఏమీ లేదని బీఆర్ఎస్ నేత బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. నేటి కేబినెట్ సమావేశం లో మంచి నిర్ణయాలు తీసుకోవాలని కోరుకుంటున్నాం. రైతు బంధు దేశం లోనే మొదటి సారి అమలు చేసిన ఘనత కేసీఆర్ ది. .పీఎం సహా అనేక రాష్ట్రాల సీఎం లు రైతు బంధు ను ప్రశంసించారు ..ఇదే అనేక రైతు పెట్టుబడి సాయం పథకాలకు స్ఫూర్తి. రైతుబంధు అనేది కాపిటల్ ఇన్వెస్ట్ మెంట్ . రోహిణీ కార్తె లో తొలకరి జల్లులు వస్తాయి . సగటు రైతు పెట్టుబడి కోసం రోహిణి కార్తె లో పిల్లి కూన లో తిరుగుతూ ఉంటారు. .రైతుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు కేసీఆర్ రైతు బంధు పథకం తెచ్చారు. దున్నేపుడే రైతుకు పెట్టుబడి సాయం వస్తే ఉపశమనం గా ఉంటుంది. రేవంత్ యాసంగి రైతు బంధు పంటలు కోసే సమయానికి ఇచ్చారు. ఈ సారి అలాంటి తప్పు చేయకుండా రైతు భరోసా ను రోహిణి కార్తె లో విడుదల చేసేలా కేబినెట్ లో నిర్ణయం తీసుకోవాలి. జూన్ మొదటి వారం లోనే రైతులకు ఎకరాకు 7500 రూపాయలు విడుదల చేయాలి ..ఆ దిశగా కేబినెట్ లో నిర్ణయించాలి. వర్షా కాలం లోనే ఎక్కువగా సన్న రకాల ధాన్యం పండిస్తారు. రబీ లో నూకల శాతం ఎక్కువగా ఉంటుందని రైతులు సన్న రకాలు సాగు చేయరు. క్వింటాల్ కు 500 రూపాయలు బోనస్ సన్న వడ్లకే ఇస్తామనడం రైతులను మోసం చేయడమే. అన్ని రకాల వడ్లకు 500 బోనస్ ఇవ్వాల్సిందే. తిట్ల మీద కాకుండా రైతులకు మేలు చేయడం పై కేబినెట్ మీటింగ్ లో చర్చించాలి. నస్ ను బోగస్ గా మార్చకండి. రేవంత్ కు ఇదే కీలకమైన కేబినెట్ సమావేశం ..మంచి నిర్ణయాలు తీసుకోవాలి. ఎన్నికలకు ముందు సన్నవడ్లకే బోనస్ అని సీఎం



అంటే కాంగ్రెస్ కు డిపాజిట్లు కూడా వచ్చి ఉండేవి కావు. తడిసిన ధాన్యం రైతుల దగ్గర ఎంత ఉన్నా ఈ ప్రభుత్వం కొనుగోలు చేసి తీరాల్సిందే నని అయన అన్నారు.

# బస్సు కిందపడి మహిళ మృతి

ఖమ్మం: ఖమ్మం జిల్లా కొణిజర్ల మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం సమీపంలో ప్రమాదవశాత్తు ఆర్టీసీ బస్సులో నుండి మహిళ జారిపడ్డారు. అయితే క్రింద పడిన మహిళపై నుంచి బస్సు వెనుక టైర్ ఎక్కడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కొణిజర్ల మండలం పెద్దమనగాల గ్రామానికి చెందిన దూరి అనూష (26 )అనే మహిళ సామాన్య వ్యవసాయ కూలి గా ఉన్నారు. అనూష ఖమ్మంలో డి మార్ట్ లో పనిచేస్తుంది. ప్రతిరోజు లానే పెద్దమునగాల నుండి ఖమ్మం తాను పనిచేసే షాపుకు వెళ్లడానికి కొణిజర్లలో భద్రాచలం డిపోకు చెందిన టీఎస్ 28 జెడ్ 00 91 వన్ బస్సు ఎక్కారు. బస్సు బయలుదేరిన కొద్ది చేపట్టకే ఎంపీడీవో కార్యాలయం వద్ద బస్సులో నుంచి అనుష జారిపడి మృతి చెందింది. మృతి చెందిన మహిళకు మనస్విత, వినన్య అనే ఇద్దరు పిల్లలు ఉన్నారు. దీనితో వారి కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

# ఎమ్మెల్సీ వెంకటరాం రెడ్డిని అరెస్టు చేయాలి

### బీజేపీ మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు

హైదరాబాద్: బీఆర్ఎస్ ఎమ్మెల్సీ వెంకట్ రామిరెడ్డి ని అరెస్ట్ చేయాలనీ డీజీపీ కి ఫిర్యాదు చేసామని బీజేపీ మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు అన్నారు. శనివారం అయన డీజీపీని కలిసారు. తరువాత మీడియాతో మట్లాడారు. ఫోన్ ట్యాపింగ్ కేసు లో వెంకట్ రామిరెడ్డి పాత్ర ఉందని మాజీ డీసీపీ రాధాకిషన్ రావు స్టేట్ మెంట్ ఇచ్చాడు. అసెంబ్లీ ఎన్నికల సమయం లో వెంకట్ రామిరెడ్డికి సంబందించిన మూడు కోట్లు తరలించినట్లు రాధాకిషన్ స్టేట్ మెంట్ ఇచ్చారు. వెంకట్ రామిరెడ్డి పై ఇప్పటి వరకు పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఎందుకు వెంకట్ రామిరెడ్డి ని కాపాడుతున్నారు.. ఎవ్వరు కాపాడుతున్నారు. సమాధానం చెప్పాలని డీజీపీ ని కోరాను. పొంగులేటి వియంకుడు వెంకట్ రామిరెడ్డి ని అరెస్ట్ చెయ్యడం లేదా...ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలి .బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కి వ్యతిరేకంగా సాక్ష్యాలు ఉన్నా కూడా అరెస్ట్ చెయ్యడం లేదు.. వెంకట్ రామిరెడ్డి ని కులం ఒకటే అని ముఖ్యమంత్రి కాపాడుతున్నాడు. వెంటనే వెంకట్ రామిరెడ్డి ని అరెస్ట్ చేయాలి. మాజీ డీసీపీ రాధాకిషన్ రావు ఇచ్చిన స్టేట్ మెంట్ ఆధారంగా వెంకట్ రామిరెడ్డి ని అరెస్ట్ చేయాలని అయన అన్నారు.

# పెండింగ్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలి

### అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్

పెద్దపల్లి: జిల్లాలో యాసంగి పెండింగ్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ అన్నారు. శనివారం అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఉన్న రైతులతో మాట్లాడి, ధాన్యం కొనుగోలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం వర్షాబావ పరిస్థితులు ఉన్నందున ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలని, రైస్ మిల్లుల వద్ద ధాన్యం కోతలు లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన టార్పాలిన్ అందుబాటులో ఉండేలా చూడాలని, రైతులకు ఇబ్బందులు లేకుండా తగు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను అదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, సంబంధిత శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ లో మరో ప్రీ లాంచ్ మోసం

హైదరాబాద్: సొంతిల్లు.. ప్రతి ఒక్కరి కల. హైదరాబాద్ లాంటి మహా నగరంలో ఓ సొంతిల్లు కొనుక్కోవాలని ప్రతి ఒక్కరి ఆశ. అలాంటి వారి ఆశలనే ఆసరాగా చేసుకుని కొందరు మోసాలకు పాల్పడుతున్నారు. తక్కువ ధరకే ప్లాట్స్ అంటూ ప్రకటనలతో మోసగిస్తున్నారు. తాజాగా, భాగ్య నగరంలో మరో భారీ ప్రీ లాంచ్ ఆఫర్ మోసం వెలుగుచూసింది. 'భారతీ లేక్ వ్యూ' పేరుతో భారీ మోసానికి పాల్పడ్డారు. దీనికి సంబంధించి భారతీ బిల్డర్స్ ఛైర్మన్ దూపాటి నాగరాజుతో పాటు ఎండీ శివరామకృష్ణ, సీఈవో నరసింహరావులను పోలీసులు అరెస్ట్ చేశారు. కొంపల్లిలోని భారతీ లేక్ వ్యూ ప్రీ లాంచ్ పేరుతో.. అతి తక్కువ ధరకే ప్లాట్స్ అంటూ దాదాపు 350 మంది నుంచి రూ.80 కోట్ల వరకూ వసూలు చేసినట్లు గుర్తించారు. డబ్బులు వసూలు చేసి కూడా నిర్మాణాలు చేపట్టకపోవ డంతో బాధితులు సైబరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో కేసు నమోదు చేసిన పోలీసులు ముగ్గురిని అరెస్ట్ చేశారు. బాధితులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మేడ్చల్ జిల్లా కొంపల్లిలోని 'భారతీ లేక్ వ్యూ' పేరుతో ఓ ప్రాజెక్టును చేపట్టి ప్రీ లాంచ్ ఆఫర్ పేరిట తక్కువ ధరకే ఫ్లాట్స్ అంటూ ప్రచారం చేశారు. తమ సంస్థ 6.23 ఎకరాల్లో నిర్మాణం చేపడుతుందని.. చదరపు అడుగు రూ.3,200కే అంటూ నమ్మబలికారు. ఆకర్షణీయమైన ధరలకే ఫ్లాట్స్ ఇస్తామని రంగురంగుల బ్రోచర్లు పంపిణీ చేశారు. కొంపల్లిలోని వెంచర్ సైట్ తో పాటు మాదాపూర్ లోని కార్యాలయాల్లో కస్టమర్లతో సమావేశాలు నిర్వహించారు. వీరి మాటలు నమ్మిన దాదాపు 350 మంది డబ్బులు చెల్లించారు. దాదాపు రూ.80 కోట్ల మేర వసూలు చేశారు. అయితే, తమకు ఫ్లాట్స్ నిర్మిస్తామని చెప్పిన 6.23 ఎకరాల స్థలాన్ని రూ.100 కోట్లకు వేరే వారికి విక్రయించారు. ఈ విషయం తెలుసుకున్న కస్టమర్లు తాము మోసపోయామని గ్రహించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో సంస్థకు చెందిన ముగ్గురిని అరెస్ట్ చేసిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అగ్రికల్చర్ టాప్ 10 వీరే

హైదరాబాద్: టీఎస్ ఎప్‌సెట్ -2024 ఫలితాలు విడుదలయ్యాయి. ఈ ఫలితాలను విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆర్ లింబాద్రి కలిసి విడుదల చేశారు. అగ్రికల్చర్, ఫార్మసీ స్ట్రీమ్‌లో 89.66 శాతం ఉత్తీర్ణత సాధించగా, ఇందులో అమ్మాయిలో 90.18 శాతం, అబ్బాయిలు 88.25 శాతం ఉత్తీర్ణత సాధించారు.

అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల ప్రవేశ పరీక్షలకు 91,633 మంది విద్యార్థులు హాజరు కాగా, 82,163 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. అగ్రికల్చర్, ఫార్మసీ స్ట్రీమ్‌లో టాప్ టెన్‌లో ముగ్గురు అమ్మాయిలు నిలిచారు. తొలి ర్యాంకర్ ఆలూరు ప్రణీత. ఆమె ఏపీకి చెందిన విద్యార్థిని.

అగ్రికల్చర్, ఫార్మసీలో టాపర్స్..

1. ఆలూరు ప్రణీత ? అన్నమయ్య జిల్లా, ఏపీ
2. నగుదశారి రాధాకృష్ణ ? విజయనగరం
3. గడ్డం శ్రీ వర్షణి ? వరంగల్
4. సోమ్‌పల్లి సాకేత్ రాఘవ్ ? చిత్తూరు
5. రేపాల సాయి వివేక్ ? గోల్కొండ, హైదరాబాద్
6. మహ్మద్ అజాన్ సాద్ ? మేడ్చల్ మల్కాజ్‌గిరి
7. వడ్లపూడి ముఖేశ్ చౌదరి ? తిరుపతి
8. జెన్ని భార్గవ్ సుమంత్ ? కుత్బుల్లాపూర్
9. జయశెట్టి ఆదిత్య ? కూకట్‌పల్లి, హైదరాబాద్
10. పూల దివ్య తేజ ? శ్రీ సత్యసాయి జిల్లా, హైదరాబాద్

# ఇంజనీరింగ్ లో టాప్ టెన్ వీరే

హైదరాబాద్, మే 20: టీఎస్ ఎప్‌సెట్ -2024 ఫలితాలు విడుదలయ్యాయి. ఈ ఫలితాలను విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆర్ లింబాద్రి కలిసి విడుదల చేశారు. ఇంజినీరింగ్ స్ట్రీమ్‌లో 74.98 శాతం ఉత్తీర్ణత సాధించగా, ఇందులో అమ్మాయిలు 75.85 శాతం, అబ్బాయిలు 74.98 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇంజినీరింగ్ విభాగంలో 2,40,618 మంది విద్యార్థులు హాజరు కాగా, 1,80,424 మంది ఉత్తీర్ణత సాధించారు.

ఇంజినీరింగ్‌లో టాపర్స్

1. సతివాడ జ్యోతిరాధిత్య శ్రీకాకుళం
2. గొల్లలేఖ హర్ష కర్నూల్
3. రిషి శేఖర్ శుక్లా సికింద్రాబాద్
4. భోగలపల్లి సందేశ్ మాదాపూర్, హైదరాబాద్
5. మురసాని సాయి యశ్వంత్ రెడ్డి కర్నూల్
6. పుట్టి కుశాల్ కుమార్ అనంతపూర్
7. హుందేకర్ విదిత్ రంగారెడ్డి
8. రోహన్ సాయి పబ్బ ఎల్లారెడ్డిగూడ, హైదరాబాద్
9. కొణతం మణితేజ వరంగల్
10. ధనుకొండ శ్రీనిధి విజయనగరం

# కాకతీయ వర్శిటీలో 40 గంటల నిరసన

వరంగల్: తెలంగాణలో ప్రత్యేక గుర్తింపు కలిగిన వరంగల్?లోని కాకతీయ విశ్వవిద్యాలయంలో గందరగోళం నెలకొంది. నిత్య వివాదాలతో ఆ విశ్వవిద్యాలయం సతమతవుతుంది. తాజాగా ఇదే యూనివర్సిటీలో పనిచేస్తున్న పార్ట్ టైం లెక్చరర్స్ రిజిస్ట్రార్ కార్యాలయంలోనే 40 గంటలకుపైగా ఆందోళన నిర్వహించారు. ఆయన ఛాంబర్?లోనే భోజనం చేయడంతో పాటు ఏకంగా రాత్రంతా అక్కడే బసచేశారు. విషయం తెలుసుకున్న వరంగల్ పశ్చిమ ఓఎం నాయిని రాజేందర్ రెడ్డి హామీతో ఆందోళన విరమించారు.కే.యూ లో గత కొన్నేళ్లుగా టీచింగ్ ఫ్యాకల్టీ నియామకాలు నిలిచిపోయాయి. దీంతో కాంట్రాక్ట్, పార్ట్ టైమ్ లెక్చరర్స్ విద్యార్థులకు పాఠాలు చెబుతున్నారు. కాంట్రాక్ట్ లెక్చరర్స్‌తో పాటు పార్ట్ టైమ్ లెక్చరర్స్ దాదాపు 126 మంది గత పదేళ్ళుగా పనిచేస్తున్నారు. పార్ట్ టైమ్ లెక్చరర్స్ కు మాత్రం ఆరు నెలలకు ఒకసారి జీతాలు వస్తుంటాయి. ఇదే విషయాన్ని గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కూడా మంత్రులను కలిసి వారి గోడు వెళ్లబోసుకున్నారు. తప్పకుండా పరిష్కరిస్తామని చాలా సార్లు హామీ ఇచ్చినప్పటికీ పరిష్కారం మాత్రం కాలేదు.పార్లమెంట్ ఎన్నికల హడావుడి ముగియడంతో పార్ట్ టైం లెక్చరర్స్ అంతా కేయూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ రమేశ్?ను కలిసి సమస్య పరిష్కరించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన వీ.సీ మీరంతా అఫిడవిట్?లు తెచ్చుకోండి ఆర్డర్లు ఇస్తామని హామి ఇచ్చారని బాధితులు తెలిపారు. ఆనందంతో ఉప్పొంగిపోయిన పార్ట్ టైం లెక్చరర్స్ అంతా అఫిడవిట్‌లు తెచ్చుకున్నారు. కానీ సీన్ రివర్స్ అయ్యింది. వైస్ ఛాన్సలర్ మొఖం చాటేశాడు. దీంతో పార్ట్ టైం లెక్చరర్స్ అంతా రిజిస్ట్రార్‌ను కలిసి మీరైనా సమస్యను పరిష్కరించాలని కోరారు. నిబంధనలకు విరుద్ధం ఇదీ.. నేను చేయలేను అని చేతులెత్తేశారని పార్ట్ టైం లెక్చరర్స్ ఆవేదన వ్యక్తం చేశారు.దాదాపు 40 గంటల పాటు రిజిస్ట్రార్ ఛాంబర్‌లోనే అందరూ బైఠాయించారు. ఏకంగా రాత్రి భోజనాలు కూడా అదే ఛాంబర్‌లో చేశారు. అనంతరం రాత్రి అక్కడే బస చేశారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అక్కడకు చేరుకుని సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. దీంతో ఆందోళన విరమించారు. బాధితుల ఆవేదన విన్న ఓఎం నాయిని రాజేందర్ రెడ్డి.. వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు.. కాకతీయ విశ్వవిద్యాలయం ప్రతిష్ఠను మసక బారేటట్టు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.. గంటల తరబడి లెక్చరర్స్ ఆందోళన నిర్వహిస్తుంటే పట్టించుకోకుండా ఏం చేస్తున్నారని రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మల్లారెడ్డిని నిలదీశారు. వైస్ ఛాన్సలర్ ఎందుకు ఇక్కడకు రాలేదని ప్రశ్నించారు. వీసీ రమేశ్ పదవీ విరమణకు ముందు పెద్ద సంఖ్యలో ఎందుకు ఆర్డర్స్ తీస్తున్నారని ప్రశ్నించారు. వెంటనే పార్ట్ టైమ్ లెక్చరర్స్ సమస్యలు పరిష్కరించాలని రిజిస్ట్రార్ మల్లారెడ్డిని కోరారు. ప్రభుత్వ పరంగా ఏమైనా ఇబ్బందులు తలెత్తితే సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరిస్తానని చెప్పారు.

# ఇళ్ల పట్టాలు ఇస్తాం

### బద్వేలు ఆర్డీఓ ఆకుల వెంకటరమణ
### తిరుపతిరెడ్డి కాలనీ తనిఖీ చేసిన ఆర్డీఓ

బద్వేలు: అన్ని అర్హతలు కలిగిన ప్రతి పేద వానికి ఇంటి పట్టాలు ఇస్తామని బద్వేలు ఆర్డీఓ ఆకులవెంకటరమణ పేర్కొన్నారు. బద్వేలు నియోజకవర్గం పోరుమామిళ్ళ మండలం రంగసముద్రం పొలం లో పేదలు వేసుకున్న గుడిసెలు కాలనీని బద్వేలు ఆర్డీఓ ఆకస్మికంగా తనిఖీచేశారు.పోరుమా మిళ్ళ,మండలం రంగసముద్రం రెవిన్యూ పొలం లో సర్వేనెంబర్ 1008/2ఏ లోగత 13ఏళ్లుగాభారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ ఆధ్వర్యం లో దాదాపు 200మందికి పైగా నీరు పేదలు గుడిసెలు నిర్మించుకొని నివా సం ఉంటున్నారు.ఎండకుఎండుతూ వానకు తడుస్తూ విషపురుగుల మధ్య సహజీవనం చేస్తుండేవారు. అక్కడే వివాహాలు చేసికునేవారు. మాకు ఇంటి పట్టాలు ఇచ్చి ఆదుకోవాలని అప్పటి నుండి నేటి వరకు వచ్చిన జిల్లా కలెక్టర్లు,ఆర్డీఓలు,తహశీల్దార్లకు,రాజకీయ నేతలకు కట్టలకొద్ది దరకాస్తులు సమర్పించినఏఒక్కరూ స్పందించి పట్టాలు ఇచ్చిన దాఖలా లు లేవంటున్నారు కాలనీవాసులు అయితే ఇదే అదునుగా భావించిన బినామీ సొసైటీ పేరుతో అబ్దుల్ ఖాదర్ అలియాస్ లాడెన్ అనేవ్యక్తి ఈస్థలాన్ని ఏవిదంగానైనా కబ్జా చేయాలని తన దొంగసొసైటీలోఉన్న వారికి ఇంటి స్థలాలు ఇవ్వాలని కోర్టులో అప్పీలు చేశారు.ఇదే సర్వే నెంబర్ కాకుండా రంగసముద్రం, పోరుమామిళ్ళ రెవెన్యూ పొలాల్లో ఖాలిగా ఉన్న ప్రతి సర్వే నెంబర్ భూమి పై కోర్టులో అప్పీలు చేశారు. సొసైటీ పేరు పెట్టి స్థలాలు వస్తాయని కొందరికిఆశలుచూపించిలక్షలరూపా యలు తీసుకున్నట్లు బహిరంగంగా ఆరోపణలు వస్తున్నాయి.ఇది ఇలా ఉండగా తిరుపతిరెడ్డి కాలనీవాసులు ఎండలకు,వానలకు తట్టుకోలేక ఈమధ్యకాలంలో కూలికి వెళ్లిసంపా దించుకున్న దానికి మరికొంత అప్పు లు తెచ్చుకొని కొద్దిపాటి రేకుల షెడ్లు వేసుకొని నివాసం ఉంటున్నారు. కోర్టుఆదేశాలతో బద్వేలు ఆర్డీఓ ఆకులవెంకటరమణ, పోరుమామిళ్ళ తహశీల్దార్ శిరీష తో కలిసి తనిఖీ చేశారు. ఈసందర్భంగా కోర్టులోఅప్పీలు చేసిన అబ్దుల్ ఖాదర్ నుపిలిపిం చినా అక్కడికి రాలేదు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ స్థలంలో ఇంతవకు ఇల్లు కట్టారు ఇక నుంచి ఇల్లు కట్టవద్దని రెవెన్యూ సబ్బంది కాలనీకి వస్తారని ఆధార్ కార్డులు, వివరాలు ఇచ్చి సహకరిస్తే అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటిపట్టాలు ఇస్తామని హామీఇచ్చారు.దళారులు, బోగస్ వాళ్ళకు డబ్బులు ఇవ్వద్దని, ప్రభుత్వం ఇంటి పట్టాలు ఇస్తామని చెప్పారు. అందరూ సహకరించాలన్నారు. ఈకార్యక్రమంలో వీఆర్వో ఓబయ్య, సర్వేయర్లు,సిబ్బంది పాల్గొన్నారు.

# ఇఎపి సెట్ ఫలితాలు విడుదల

హైదరాబాద్ : ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన ఇఎపి సెట్ ఫలితాలు విడుదలయ్యాయి. ఇఎపి సెట్ ఫలితాలను శనివారం ఉదయం 11 గంటలకు విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, ఉన్నత విద్యామండలి ఛైర్మన్ లింబాద్రి విడుదల చేశారు. ఇంజినీరింగ్లో 74.98 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఇంజినీరింగ్‌లో మొదటి ర్యాంకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం శ్రీకాకుళం జిల్లా పాలకొండకు చెందిన ఎస్ జ్యోతిరాదిత్యకు రాగా వరసగా రెండో ర్యాంకు గొల్లలేఖ హర్ష(కర్నూలు-పంచలింగాల), మూడో ర్యాంకు బోగలపల్లి రిషి శేఖర్ శుక్లా(సికింద్రాబాద్-తిరుమలగిరి), ఐదో ర్యాంకు మురసాని సాయి యశ్వంత్ రెడ్డి (కర్నూలు), ఆరో ర్యాంకు పుట్టి కుశల్ కుమార్(అనంతపురం-ఆర్‌కె నగర్), ఏడో ర్యాంకు హుండికర్ విదీత్ (హైదరాబాద్-పుస్పాలగూడ), ఎనిమిదో ర్యాంకు రోహన్(హైదరాబాద్-ఎల్లారెడ్డి గూడ), తొమ్మిదో ర్యాంకు కొంతేమ్ మణితేజ (వరంగల్ ఘన్‌పూర్), పదో ర్యాంకు ధనుకొండ శ్రీనిధి(విజయనగరం) వచ్చాయి. ఇంజినీరింగ్‌లో మొదటి రెండు ర్యాంకులు ఎపి విద్యార్థులు సాధించగా తొలి తొమ్మిది ర్యాంకులు బాలుర్లు కైవసం చేసుకున్నారు. టాప్ టెన్ ర్యాంకుల్లో ఐదు ర్యాంకులు ఆంధ్రా ప్రాంతానికి చెందిన విద్యార్థులకు వచ్చాయి.అగ్రికల్చర్, పార్మసీలో మొదటి ర్యాంకు ఆలూరు ప్రణీత (మదనపల్లె), రెండో ర్యాంకు నాగుదాసరి రాధాకృష్ణ (విజయనగరం), మూడో ర్యాంకు గడ్డం శ్రీ వర్షిణి (హనుమకొండ), నాలుగో ర్యాంకు సోంపల్లి సాకేత్ రాఘవ్ (చిత్తూరు), రేపాల సాయి వివేక్ (హైదరాబాద్-ఆసిఫ్‌నగర్), ఆరో ర్యాంకు మహమ్మద్ అజాన్‌సాద్ (హైదరాబాద్-నాచారం),

ఏడో ర్యాంకు వడ్లపూడి ముఖేష్ చౌదరి (తిరుపతి-వెంగమాంబపురం), ఎనిమిదో ర్యాంకు జెన్నీ భార్గవ్ సుమంత్ (హైదరాబాద్-పేట్ బషీరాబాద్), తొమ్మిదో ర్యాంకు జయశెట్టి ఆదిత్య (హైదరాబాద్-అల్విన్ కాలనీ), పదో ర్యాంకు పూల దివ్యతేజ (శ్రీసత్యసాయి జిల్లా-బలిజపేట) ర్యాంకు వచ్చాయి. టాప్ టెన్ ర్యాంకుల్లో ఐదు ర్యాంకులు ఆంధ్రా ప్రాంతానికి చెందిన విద్యార్థులకు వచ్చాయి.

# ఏఐ వర్సెస్ ఏలియన్స్

హైదరాబాద్: శాస్త్ర సాంకేతిక రంగాలు సరికొత్త పుంతలు తొక్కుతున్నాయి. ఇప్పటికే కొత్త కొత్త పరిజ్ఞానాలు అందుబాటులోకి వస్తున్నాయి. ఇవన్నీ మనిషి జీవితాన్ని సమూలంగా మార్చేస్తున్నాయి. ఇప్పటికే ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ సాంకేతిక రంగాన్ని ఒక ఊపు ఊపుతోంది. దీనివల్ల అనూహ్య మార్పులు చోటుచేసుకుంటు న్నాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పెను మార్పులకు కారణమవుతోందనుకుంటే.. ఇప్పుడు సరికొత్తగా ఆర్టిఫిషియల్ సూపర్ ఇంటెలిజెన్స్ తెరపైకి వచ్చింది. అయితే ఇది మనిషి రూపొందించింది అయినప్పటికీ.. అంతకు మించిన తెలివితేటలతో పనిచేస్తుందట. మనిషి అర్థం చేసుకునే దానికంటే రెట్టింపు వేగంతో కార్యకలాపాలు సాగిస్తుందట. అభివృద్ధి, నాగరికత పెరుగుదలలో కీలకమైన దశతో ఆర్టిఫిషియల్ సూపర్ ఇంటెలిజెన్స్ సమానంగా ఉంటుందట. ఇది ఇతర గ్రహాలపై మనగడ సాధ్యమా? కాదా? అనే అంశాలను కూడా కనుక్కుంటుందట. అయితే గ్రహాంతర నాగరికతల రహస్యాలను, వాటి వెనుక ఉన్న చిక్కుముళ్లను ఈ సాంకేతిక పరిజ్ఞానం విప్పలేదట. అందువల్లే దీనిని ఉపయోగించి గ్రహాంతరవాసుల మనుగడను, పుట్టుకను శాస్త్రవేత్తలు కనిపెట్టలేకపోతున్నారట.మంచి వెనుక చెడు ఉన్నట్టు.. ఆర్టిఫిషియల్ సూపర్ ఇంటెలిజెన్స్ వల్ల తీవ్రంగా నష్టాలు ఉంటాయట. ఈ సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి పలు దేశాలు తమ సైనిక అవసరాలకు అటానమస్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సిస్టంను అభివృద్ధి చేస్తే.. అది అంతిమంగా నాగరికత నాశనానికి కారణమవుతుందట. అచ్చం హాలీవుడ్ సినిమాల్లో చూపించినట్టు.. పరిస్థితి మారిపోతుందట. ఇక ఆర్టిఫిషియల్ సూపర్ ఇంటెలిజెన్స్ ద్వారా టెక్నాలజీ అడ్వాన్స్మెంట్ సహాయంతో ఇతర గ్రహాలపై మనుషుల జీవనాన్ని సాధ్యం చేస్తే ఎలా ఉంటుందనే అన్వేషణ తెరపైకి వచ్చింది. అయితే దీన్ని ఉపయోగించి చేసే పరిశోధనకు పరిమితులు ఉండడంతో.. పరిశోధకులు ఆలోచనలో పడ్డారు. ఒకవేళ ఆ దిశగా పరిశోధన చేస్తే వచ్చే ఫలితాలు, వాటి పర్యవసనాలు.. అవి మనిషి జీవితంపై చూపించే ప్రభావం.. వంటి వాటిని పరిగణలోకి తీసుకొని పరిశోధకులు పునరాలోచనలో పడ్డారట. ఒకవేళ అలాంటి ప్రయోగాలు చేస్తే అవి మనిషి జీవితానికి చేసే మంచి కంటే, చెడే ఎక్కువగా ఉంటుందని పరిశోధకులు అభిప్రాయపడుతున్నారని తెలుస్తోంది. సాంకేతిక పరిజ్ఞాన విస్తృతిలో భాగంగా హ్యూమానిటీ అనేది కీలకమైన దశలో ఉంది. అలాంటప్పుడు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ బాధ్యతాయుతమైన వృద్ధిని నమోదు చేయాలని పరిశోధకులు భావిస్తున్నారు. సెర్చ్ ఫర్ ఎక్స్ ట్రా టెరెస్ట్రియల్ ఇంటలిజెన్స్ ను ఒక ఫ్రేమ్ వర్క్ గా ఉపయోగించడం, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ వినియోగంతో భవిష్యత్తును బాధ్యతాయుతంగా తీర్చిదిద్దుకోవడం వంటి అంశాలపై దృష్టి పెట్టాలని సూచిస్తున్నారు. ఒకవేళ ఆ అంశాల పరిధికి మించి పరిశోధనలు చేస్తే.. అది అంతిమంగా చెడుకు దారితీస్తుందని పరిశోధకులు అభిప్రాయపడుతున్నారు. అందువల్ల విస్తృతిని దృష్టిలో పెట్టుకొని పరిశోధనలు చేయాల్సిన అవసరం ఉందని నొక్కి చెబుతున్నారు.

# భూముల ధరలకు రెక్కలు

హైదరాబాద్: ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలతోపాటు వివిధ సంక్షేమ పథకాల అమలుకు నిధుల కొరతతో ఇబ్బంది పడుతున్న తెలంగాణలోని రేవంత్‌రెడ్డి సర్కార్ ఆదాయం పెంపుపై దృష్టిపెట్టింది. లోక్‌సభ ఎన్నికలు ముగియడంతో సీఎం రేవంత్ సంచలన నిర్ణయం తీసుకోబోతున్నారు. దీంతో భూముల ధరలు భారీగా పెరిగే అవకాశం ఉంది.రాష్ట్ర ప్రభుత్వ ఆదాయం పెంచేందు తీసుకోవాల్సిన చర్యలపై సీఎం రేవంత్‌రెడ్డి సంబంధిత శాఖ అధికారులతో సచివాలయంలో గురువారం సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో 2021లో భూముల విలువను, రిజిస్ట్రేషన్ ఛార్జీలను నాటి కేసీఆర్ సర్కార్ పెంచింది. ఇప్పటికీ అవే అమలవుతున్నాయి. ప్రస్తుతం మార్కెట్ విలువకు, వాస్తవిక ధరకు మధ్య భారీగా వ్యత్యాసం ఉన్నట్లు సీఎం అభిప్రాయపడ్డారు. నిబంధనల సాకుతో రేవంత్ సర్కార్ భూము ధరలకు రెక్కలు తీసుకురావాలి చూస్తోంది. ఇప్పటికే సామాన్యుడు ఇంటి స్థలం కొనుగోలు చేసే పరిస్థితి తెలంగాణలో లేకుండా పోయింది. పెంచిన భూములు, రిజిస్ట్రేషన్ ధరలతో చాలా మంది భూముల కొనుగోలుకు వెనుకాడుతున్నారు. సొంత ఇంటి కల, కలగానే మిగిలిపోతోంది. ఈ క్రమంలో రేవంత్ సర్కార్ నిబంధనల సాకుతో భూముల ధరలు పెంచాలని చూస్తున్నారు. ఏడాదికి ఒకసారి భూముల ధరలు సవరించాలన్న నిబంధనను అమలు చేయాలని నిర్ణయించారు. ధరల సవరణకు చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ఆదాయం పెంపుతోపాటు స్థిరాస్థి, నిర్మాణ రంగాన్ని ప్రోత్సహించేలా భూముల ధరలు మార్కెట్ ధరలకు అనుగుణంగా సవరించాలని తెలిపారు.ఇక భూముల ధరలతోపాటు స్టాంప్ డ్యూటీ కూడా పెంచడమో, తగ్గించడమో చేయాలి రేవంత్ సర్కార్ భావిస్తోంది. ఈ విషయంలో ఇతర రాష్ట్రాల్లో అనుసరిస్తున్న విధానంపై అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు .రాష్ట్రంలో వ్యవసాయ భూములు, ఖాళీ స్థలాలు, ప్లాట్లు, అపార్ట్‌మెంట్ల నిర్మాణానికి వినియోగించే స్థలాల ధరలను సవరించాలని సీఎం ఆదేశించారు. ఏయే ప్రాంతాల్లో ఎంత పెంచాలో గుర్తించాలని కూడా సూచించారు. శాస్త్రీయంగా, రిజిస్ట్రేషన్ స్టాంపులశాఖ నిబంధనల ప్రకారం.. ధరల సవరణ ఉండాలని తెలిపారు.

# అంగన్వాడీ టీచర్ మర్డర్
# 72 గంటల్లోనే చేదించిన పోలీసులు

ములుగు: తాడ్వాయి మండల లోని కాటాపూర్ గ్రామం అంగన్వాడీ టీచర్ ఈనెల 14 న జరిగిన హత్య కేసును పోలీసులు ఛేదించారు. ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు. స్థానిక పోలీస్ స్టేషన్లో ములుగు డి.ఎస్.పి ఎన్ రవీందర్ ఈ కేసు వివరాలను శుక్రవారం వెల్లడించారు. ఈ సందర్భంగా ములుగు డిఎస్పి రవీందర్, పస్రా సీఐ శంకర్, ఎస్సై శ్రీకాంత్ రెడ్డి లు మాట్లాడుతూ.. మృతు రాలి కొడుకు రణం చరణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, పస్రా సిఐ శంకర్, తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్ రెడ్డిల ఆధ్వర్యంలో రెండు బృందాలుగా ఏర్పడి సీసీ ఫుటేజ్ ఆధారంగా వారి కాల్ డేటా ఆధారంగా పూర్తి ఆధారాలు సేకరించి నింది తులను పట్టుకున్నట్లు తెలిపారు. చిన్న బోయినపల్లి గ్రామానికి చెందిన రడం సుజాత ఈనెల 14వ తారీఖున అంగన్వాడిలో విధులు నిర్వహించు కుని తిరిగి వారి స్వగ్రామమైన చిన్నబోయి నపల్లికి బయలుదేరింది. ఆర్టీసీ బస్సు మిస్ కావడం తో అంతకుముందే పరిచ యం ఉన్న ఆకుదారి రామయ్య బైకుపై నాంపల్లి గ్రామ శివారులోని నీళ్ల గొర్రె వద్ద దించడం జరిగింది. అంతకుముందే అక్కడే ఉన్నా పగిడి జంపయ్య నీలవరి వద్దకు మృతురా లని తీసుకెళ్లి అక్కడ ఆకుదారి రామయ్య, పగిడి జంపయ్య ఇద్దరూ ఆమెను అడవిలో కొద్దిదూరం తీసుకెళ్లి అత్యాచారం చేసి, ఆమె మెడలోని బంగారు గొలుసు తాడును లాక్కునే ప్రయత్నం చేశారు. ఆమె ప్రతిఘటించడంతో పగిడి జంపయ్య ఆమె తలపై రాయితో కొట్టి, ఆమె స్కార్ఫ్ తో మెడకు చుట్టి హత్య చేసి, మృతురాలి మెడలో నుంచి మూడు తులాల బంగారం గొలుసు తీసుకొని హ్యాండ్ బాగ్ ను మొబైల్ ఫోన్ను అడవిలో దూరంగా పడేసి తిరిగి వారి రొయ్యూరు గ్రామానికి వెళ్లి పోయినట్లు తెలిపారు. 17వ తారీకు రోజున ఉదయం కాటాపూర్ క్రాస్ వద్ద వస్త్ర సర్కిల్ ఇన్స్పెక్టర్ శంకర్, తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి తో వాహనాలు తనిఖీ చేస్తుండగా మోటార్ సైకిల్ పై హర్వాయి వైపు నుండి వస్తున్నటువంటి ఇద్దరు వ్యక్తులు పోలీసులను చూసి పారిపోతుండగా పట్టుకోవడం జరిగిందని తెలిపారు.కాగా నిందితులు రొయ్యూ రు గ్రామానికి చెందిన ఆకుదారి రామయ్య (45), పగిడి జంపయ్య (42) గా నిందితులను గుర్తించినట్లు తెలిపారు. నిందితుల నుండి మోటార్ సైకిల్ హీరో గ్లామర్ టీఎస్ 16 ఈ కే 3264, మూడు తులాల పుస్తెలతాడు, పుస్తెలు హ్యాండ్ బ్యాగ్ మృతురాలి బ్యాంక్ పాస్బుక్, ఆధార్ కార్డును స్వాధీనం పరుచు కున్నట్లు తెలిపారు.

నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలిం చినట్లు తెలిపారు. కాగా చాకచక్యంగా వ్యవహరించి అది తక్కువ సమయంలో నిధులను పట్టుకున్న పస్రా సిఐ శంకర్, తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి, ఏఎస్సై చింత నారాయణ, హెచ్ సి కిషన్, పిసి పూజారి రమేష్, జాజ సాంబయ్య, అప్పాల రమేష్, గోపు రాజీవ్, కాసగోని రాజేష్ పోలీసు లను ఉన్నతాధికారులు అభినందించారు...

# అన్నదాతలను ఆగమాగం చేసిన రైతన్న..

నిజామాబాద్: పంట వేసిన దగ్గర నుంచి పంట చేతికి వచ్చేవరకు, చిన్నపాటి యుద్ధాన్ని చేసే రైతన్న.. తీరా పంట చేతికి వచ్చాక దళారుల దగ్గర పోరాడలేక ఓడిపోతున్నాడు. తాజాగా అకాల వర్షాలు రైతన్నను నిండా ముంచేస్తున్నాయి. చేతికందొ చ్చిన పంట కళ్లెదుటే మట్టిపాలు కావడంతో గుండెలు బాదుకుంటు న్నారు అన్నదాతలు. ఆరబోసిన ధాన్యం తడిసి ముద్దవడంతో భోరుమంటున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో పెద్దఎత్తున ధాన్యం వర్షార్పణమైంది. వానల నుంచి పంటను కాపాడుకోవడం కోసం పడరాని పాట్లు పడుతున్నారు రైతులు. దంచికొడుతున్న వానలు అన్నదాతలను నట్టేట ముంచాయి.. నోటి కాడి బుక్క నీటిపాలడంతో రైతన్నలు దిగులుతో తలలు పట్టుకుంటు న్నారు. కళ్ళాల్లో ఆరబోసిన ధాన్యం వరదల్లో కొట్టుకు పోతుంటే, రైతన్న గుండె చెరువు అవుతుంది. వరంగల్ ఉమ్మడి జిల్లాలో గతవారం రోజుల నుండి కురుస్తున్న వడగండ్ల వానల ప్రభావంతో వివిధ పంటలకు ఊహించిన విధంగా నష్టం వాటిల్లింది. వేసవిలో ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షం అన్నదాత గుండె చేరువయ్యేలా చేసింది.కరువు మేఘాలు వెక్కిరిస్తున్నా కష్టాలకు ఎదురీది పంటలు సాగు చేసిన రైతులు ఇప్పుడు తల్లడిల్లిపోతున్నారు.. పగబట్టిన ప్రకృతి రైతులు కుమిలి పోయేలా చేస్తోంది. చేతికి వచ్చిన పంట అమ్ముకునే సమయంలో దరిద్రపుగొట్టు వర్షాలు అన్నదాతలను నట్టేట ముంచాయి. వడగండ్ల వానలు రైతులకు ఊహించని విధంగా నష్టాన్ని కలిగిస్తున్నాయి. వడగండ్ల వానల ప్రభావంతో వరి పంటకు ఊహించని విధంగా నష్టం వాటిల్లింది.. వరంగల్, ములుగు, మహబూబాబాద్, భూపాలపల్లి, జనగామ జిల్లాల్లో వరి పంట మొత్తం వర్శర్పణమైంది.. ఇప్పటికే కోతలు పూర్తయి అమ్మకం కోసం రైతులు ఎదురుచూస్తు న్నారు.. చాలా ప్రాంతాల్లో కల్లాల్లో దాన్యం ఆరబోసుకొని అమ్ముకోవడా నికి ఎదురుచూస్తున్నారు. మరి కొంతమంది రైతులు రోడ్లపై దాన్యం ఆరబోసుకుని అమ్ముకోవడానికి కళ్ళలో వత్తులు వేసుకుని ఎదురు చూస్తున్నారు. వడగండ్ల వానల నుండి పంటను కాపాడుకోవడం కోసం పడరాని పాట్లు పడుతున్నారు.పార్లమెంట్ ఎన్నికల కారణంగా ధాన్యం కొనుగోలులో కొంత అంతరాయం ఏర్పడింది. ఆ జాప్యం ఇప్పుడు రైతుల గుండె చేరువవయ్యాలా చేస్తోంది. చేతికొచ్చిన పంట వర్షార్పరం అయిపోతుండడంతో రైతులు తల్లడిల్లిపోతు న్నారు. అక్కడా.. ఇక్కడన్న తేడా లేదు. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఎక్కడ చూసినా ఇదే పరిస్థితి. ఆరబోసిన ధాన్యం తడిసి ముద్దడంతో రైతులు తల్లడిపోతు న్నారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని అన్నదాతలు వేడుకుంటున్నారు. మరోవైపు మామిడి పంటకు కూడా ఇదే రకమైన పరిస్థితి నెలకొంది ఈదురుగాళ్ల ప్రభావంతో మామిడిపాటంతా నేలరాలిపోయి రైతులు ఆందోళన చెందుతున్నారు.. మిర్చి పంట కూడా దాదాపుగా తుడిచి పెట్టుకుపోతుంది.కళ్ళాల్లో ఆరబోసిన మిర్చి పంటనీతా తడిసి ముద్దమవడంతో రైతులు దిగులుతో తలలు పట్టుకు న్నారు. వడగండ్ల వాన ప్రభావంతో తీవ్ర నష్టాన్ని చూసిన రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని కోరుతున్నారు. మరోవైపు వర్షాల ప్రభావంతో ఏర్పడే ఇబ్బం దుల నుండి ప్రజలను రక్షించడం కోసం వరంగల్ నగరంతో పాటు జిల్లా కేంద్రాలలో అధికారులు టోల్ ఫ్రీ నెంబర్లను ప్రకటించారు అధికారులు

# టైటిల్ గెలిచిన సాత్విక్-చిరాగ్ షెట్టి!



పారిస్ ఒలింపిక్స్‌కు ముందు భారత బ్యాడ్మింటన్ డబుల్స్ స్టార్స్ సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ షెట్టి దుమ్మురేపారు. అసాధారణ ప్రదర్శనతో థాయ్‌లాండ్ ఓపెన్ టైటిల్ గెలిచారు. ఆదివారం జరిగిన పురుషుల డబుల్స్ ఫైనల్స్‌లోప్రపంచ మూడో ర్యాంకర్లు సాత్విక్-చిరాగ్ 21-15, 21-15 తేడాతో చెన్ బో యంగ్-లియ యి(చైనా)పై విజయం సాధించారు. పురుషుల డబుల్స్‌లో భారత డబుల్స్ జోడీకి ఇది 9వ బీడబ్ల్యూఎఫ్ టైటిల్ కావడం విశేషం. ఈ సీజన్‌లో ఇది రెండో టైటిల్. మార్చిలో ఫ్రెంచ్ ఓపెన్ టైటిల్‌ను గెలిచిన సాత్విక్-చిరాగ్.. ఆ తర్వాత మాలేసియా సూపర్ 1000, ఇండియా సూపర్-750 టోర్నీల్లో రన్నరప్‌గా నిలిచారు. ఒక్క గేమ్ కూడా కోల్పోకుండా ఫైనల్‌కు దూసుకొచ్చిన సాత్విక్-చిరాగ్ అదే జోరును టైటిల్ ఫైట్‌లోనూ కొనసాగించారు. 5-1తో తొలి గేమ్‌ను మొదలుపెట్టిన సాత్విక్ ద్వయాన్ని ఆరంభంలో చైనీస్ జంట నిలువరించింది. 39 షాట్ల ర్యాలీని గెలిచి స్కోర్‌ను 7-7తో సమం చేసింది. అదే జోరులో 10-7తో ముందంజ వేసినా సాత్విక్-చిరాగ్ బుల్లెట్స్ లాంటి రిటర్న్‌తో కట్టిపడేశారు. 14-11 లీడ్‌తో సునాయసంగా గేమ్‌ను సొంతం చేసుకున్నాడు. రెండో గేమ్‌లో 8-3తో ఆధిక్యంలో నిలిచిన భారత జోడీ.. అదే జోరును కొనసాగించి గేమ్‌తో పాటు మ్యాచ్‌ను కైవసం చేసుకున్నారు.

# ఎక్స్‌క్లూజివ్ కంటెంట్ కోసం క్రికెటర్ల జీవితాలు బలి..

## స్టార్ స్పోర్ట్స్‌పై రోహిత్ గుస్సా

### రికార్డు చేయొద్దని కోరినా పట్టించుకోలేదని ఆగ్రహం



ముంబై: ఎక్స్‌క్లూజివ్ కంటెంట్, వ్యూస్ కోసం క్రికెటర్ల వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగిస్తున్నారంటూ ఐపీఎల్ టీవీ హక్కుల ప్రసారదారు 'స్టార్ స్పోర్ట్స్'పై టీమిండియా సారథి రోహిత్ శర్మ ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఎక్స్ (ట్విటర్) వేదికగా స్పందించిన రోహిత్.. 'మేం మా సహచరులు, స్నేహితులతో ట్రైనింగ్ క్యాంప్స్, మ్యాచ్ జరుగుతున్నప్పుడు మాట్లాడుకున్న ప్రతి సంభాషణను కెమెరాలు రికార్డు చేస్తుండటంతో క్రికెటర్ల జీవితాలు చొరబాటుకు గురవుతున్నాయి.

నా సంభాషణను రికార్డు చేయొద్దని స్టార్ స్పోర్ట్స్‌ని కోరినా వాళ్లు దానిని ప్రసారం చేశారు. ఇది మా గోప్యతకు భంగం కలిగించేదే. ఎక్స్‌క్లూజివ్ కంటెంట్, వ్యూస్ పై మాత్రమే దృష్టి సారించిన వాళ్లు చేస్తున్న ఇలాంటి ప్రయత్నాలు క్రికెటర్లు, అభిమానులు, క్రికెట్ మధ్య బంధాన్ని విచ్ఛిన్నం చేస్తున్నాయి' అని ట్వీట్ చేశాడు.

రోహిత్ కోల్‌కతాతో మ్యాచ్ సందర్భంగాఅభిషేక్ నాయర్‌తో 'ఇదే నా చివరి సీజన్' అన్నట్టు మాట్లాడిన వీడియో ఒకటి నెట్టింట వైరల్ అయింది. కేకేఆర్ సోషల్ మీడియా ఖాతాల్లోంచి దానిని తీసేసినా అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. ఇక లక్నోతో మ్యాచ్ సందర్భంగా రోహిత్.. తనను వీడియో తీస్తున్న వ్యక్తితో 'దయచేసి ఆడియోను మ్యూట్‌లో పెట్టండి' అని కెమెరామెన్‌ను రిక్వెస్ట్ చేసినా దానిని ప్రసారం చేయడంపై టీమిండియా సారథి పై విధంగా స్పందించాడు. రోహిత్ ట్వీట్ తర్వాత ఎక్స్‌లో 'షేమ్ ఆన్ స్టార్ స్పోర్ట్స్' హ్యాష్‌ట్యాగ్ ట్రెండింగ్‌గా మారడం గమనార్హం.

# పంజాబ్‌పై గెలుపుతో రెండో స్థానానికి హైదరాబాద్

### రైజర్స్ టాప్ 2
### అభిషేక్, క్లాసెన్ వీరవిహారం
### ప్రభ్‌సిమ్రన్, రూసో పోరాటం వృథా
### స్టేడియం హాజరు 35,967





'ఆరెంజ్ ఆర్మీ అంటే సునామీ కచ్చితంగా తాట తీస్తామే' అంటూ ఈ ఏడాది థీమ్ సాంగ్‌లో పాడుకున్నట్టే ప్రత్యర్థి జట్లపై రికార్డు స్కోర్లతో రెచ్చిపోతున్న సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్) లీగ్ దశను మరో 'హైస్కోరింగ్ థ్రిల్లర్'తో ముగించింది. ఉప్పల్ స్టేడియం వేదికగా పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ప్రత్యర్థి నిర్దేశించిన 215 పరుగుల టార్గెట్‌ను పెద్దగా కష్టపడకుండానే ఛే'దంచేసి' ఫ్యాన్స్‌కు 'సూపర్ సండే'ను సిక్సర్లు, ఫోర్లతో విందు భోజనంగా వడ్డించింది. అభిషేక్ శర్మ, క్లాసెన్, త్రిపాఠి వీరవిహారం చేయడంతో పంజాబ్ బ్యాటర్లు ప్రభ్‌సిమ్రన్, రూసో, అథర్వ భారీ హిట్టింగ్‌లు వృథా అయ్యాయి. ఈ విజయంతో 8వ మ్యాచ్ గెలిచిన హైదరాబాద్ 17 పాయింట్లతో పాయింట్ల పట్టికలో రెండో స్థానం దక్కించుకోగా పంజాబ్ తొమ్మిదో స్థానంతో సీజన్‌ను ముగించింది.

హైదరాబాద్: ఐపీఎల్-2024లో భారీ స్కోర్లతో రెచ్చిపోతున్న సన్‌రైజర్స్ హైదరాబాద్ లీగ్ దశను ఘన విజయంతో ముగించింది. ఆదివారం ఉప్పల్ స్టేడియం వేదికగా పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ప్రత్యర్థి నిర్దేశించిన 215 పరుగుల ఛేదనను మరో 5 బంతులు మిగిలుండగానే ఊదేసి 4 వికెట్ల తేడాతో గెలుపొందింది. భారీ ఛేదనలో అభిషేక్ శర్మ (28 బంతుల్లో 66, 5 ఫోర్లు, 6 సిక్సర్లు) వీరవిహారానికి తోడు హెన్రిచ్ క్లాసెన్ (26 బంతుల్లో 42, 3 ఫోర్లు, 2 సిక్సర్లు), రాహుల్ త్రిపాఠి (18 బంతుల్లో 33, 4 ఫోర్లు, 2 సిక్సర్లు) ఆకాశమే హద్దుగా రెచ్చిపోవడంతో 19.1 ఓవర్లలోనే 6 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన పంజాబ్.. ప్రభ్‌సిమ్రన్ (45 బంతుల్లో 71, 7 ఫోర్లు, 4 సిక్సర్లు), రిలీ రూసో బాదడంతో ఆ జట్టు 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 214 పరుగుల భారీ స్కోరు చేసింది. ఎస్ఆర్‌హెచ్ గెలుపులో కీలకపాత్ర పోషించిన అభిషేక్ శర్మకు 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది.

**అభిషేక్, త్రిపాఠి మాస్ కొట్టుడు**

ఛేదించాల్సిన లక్ష్యం తక్కువేమీ కాదు. అదీగాక ఈ సీజన్‌లో భీకరమైన ఫామ్‌లో ఉన్న ట్రావిస్ హెడ్ తొలి బంతికే డకౌట్ అవడంతో ఛేదనలో సన్‌రైజర్స్ మళ్లీ తడబడుతుందా..? అన్న అనుమానం. కానీ లేక లేక జట్టులో స్థానం దక్కించుకున్న రాహుల్ త్రిపాఠి అండతో అభిషేక్ రెచ్చిపోయాడు. మేఘావృతమైన వాతావరణం ఎప్పుడైనా ఉప్పల్‌ను ముంచేయొచ్చన్న హెచ్చరికలతో ఈ ఇద్దరూ ఆదినుంచే బ్యాట్లకు పనిచెప్పారు. అర్ష్‌దీప్ తొలి ఓవర్లోనే రెండు ఫోర్లు కొట్టిన త్రిపాఠి.. రిషి ధావన్ రెండో ఓవర్లో 6, 4, 4 సాధించాడు. అర్షదీపే వేసిన 3వ ఓవర్లో బౌండరీతో బాదుడుకు శ్రీకారం చుట్టిన అభిషేక్.. అదే ఓవర్లో 4, 6తో తన ఉద్దేశాన్ని ఘనంగా చాటాడు. ఈ ఇద్దరి వీరవిహారంతో 5 ఓవర్లు ముగియకముందే హైదరాబాద్ 70 పరుగుల మార్కును దాటేసింది. హర్షల్ వేసిన ఈ ఓవర్లో భారీ షాట్ ఆడబోయి త్రిపాఠి.. అర్ష్‌దీప్‌కు క్యాచ్ ఇచ్చాడు. కానీ నాలుగో స్థానంలో వచ్చిన నితీశ్ రెడ్డి (25 బంతుల్లో 37, 1 ఫోర్, 3 సిక్సర్లు) అభిషేక్‌కు జతకలిశాడు. హర్షల్ 8వ ఓవర్లో రెండు ఫోర్లతో 21 బంతుల్లోనే అర్ధ శతకాన్ని పూర్తిచేసిన అభిషేక్.. హర్‌ప్రీత్ 10వ ఓవర్లో 2 భారీ సిక్సర్లు కొట్టాడు. కానీ బౌలింగ్ మార్పుగా వచ్చిన శశాంక్ సింగ్.. 11వ ఓవర్లో అతడిని పెవిలియన్‌కు పంపాడు.

**క్లాసెన్ ఫినిషింగ్ టచ్**

అభిషేక్ నిష్క్రమించినా హైదరాబాద్ బెదరలేదు. 12 ఓవర్లకే 150 పరుగుల మార్కును దాటిన ఎస్ఆర్‌హెచ్‌ను నితీశ్-క్లాసెన్ విజయం వైపు నడిపించారు. ఈ ఇద్దరూ ధాటిగా ఆడుతూ పరుగులు రాబట్టారు. ఈ క్రమంలో నితీశ్ ఔట్ అయినా, షాబాద్ (3) నిరాశపరిచినా క్లాసెన్ క్రీజులో నిలిచి కీలక ఇన్నింగ్స్ ఆడాడు. ఎస్ఆర్‌హెచ్ విజయానికి 10 పరుగుల దూరంలో క్లాసెన్ ఔట్ అయినా సమద్ (11 నాటౌట్), సన్వీర్ (6 నాటౌట్) లాంఛాన్ని పూర్తిచేశారు.

**పంజాబ్ దంచుడే దంచుడు**

అంతకుముందు మొదట బ్యాటింగ్ చేసిన పంజాబ్‌కు టాప్ %-% 3 బ్యాటర్లు రాణించడంతో ఆ జట్టు భారీ స్కోరు సాధించింది. ఓపెనర్లు అథర్వ (27 బంతుల్లో 46, 5 ఫోర్లు, 2 సిక్సర్లు), ప్రభ్‌సిమ్రన్.. ఓవర్‌కు 10 రన్ రేట్ తగ్గకుండా ఆడారు. తొలి వికెట్‌కు 9.1 ఓవర్లలోనే 97 పరుగుల జత చేసిన ఈ జోడీని ఎట్టకేలకు నటరాజన్ విడదీశాడు. అథర్వ నిష్క్రమించినా రూసో సాయంతో ప్రభ్‌సిమ్రన్ హైదరాబాద్ బౌలర్లపై ఎదురుదాడికి దిగాడు. 34 బంతుల్లో అర్ధ సెంచరీ పూర్తిచేసిన అతడు.. ఆ తర్వాత మరింత ధాటిగా ఆడాడు. వియస్కాంత్ బౌలింగ్‌లో అతడు ఔట్ కాగా, రూసోను కమిన్స్ పెవిలియన్‌కు పంపినా ఆఖర్లో పంజాబ్ తాత్కాలిక సారథి జితేశ్ శర్మ (32 నాటౌట్) 4,6,6 బాదడంతో ఆ జట్టు 210 పరుగుల మార్కును దాటింది.

రైజర్స్‌కు ఇది రెండో అత్యధిక ఛేదన. అంతకుముందు రాజస్థాన్‌పైనా 215 పరుగుల టార్గెట్‌ను విజయవంతంగా పూర్తిచేసింది.

ఈ మ్యాచ్‌లో 13 సిక్సర్లు కొట్టిన ఎస్ఆర్‌హెచ్ (160) ఇదే సీజన్‌లో ఆర్సీబీ (157) రికార్డును అధిగమించింది.

**సంక్షిప్త స్కోర్లు**

పంజాబ్: 20 ఓవర్లలో 214/5 (ప్రభ్‌సిమ్రన్ 71, రూసో 49, నటరాజన్ 2/33, కమిన్స్ 1/36).

హైదరాబాద్: 19.1 ఓవర్లలో 215/6 (అభిషేక్ 66, క్లాసెన్ 42, అర్ష్‌దీప్ 2/37, హర్షల్ 2/49).

# రాజస్థాన్‌ను ముంచిన వర్షం.. మూడో స్థానానికి శాంసన్ సేన

గువహటి: సుమారు రెండు నెలలుగా సాగుతున్న ఐపీఎల్-17లో ఆఖరి లీగ్ మ్యాచ్ వర్షార్పణమైంది. గువహటి వేదికగా కోల్‌కతా నైట్‌రైడర్స్ (కేకేఆర్)తో జరగాల్సిన మ్యాచ్ వర్షం కారణంగా రద్దవడం రాజస్థాన్ రాయల్స్‌ను నిండా ముంచింది.

ఆదివారం సాయంత్రం నుంచే వర్షంలో తడిసిముద్దయిన బర్సపుర స్టేడియంలో ఒక్క బంతి కూడా పడలేదు. రాత్రి 9:30 గంటల తర్వాత వాన కాస్త తెరిపినిచ్చినా ఔట్ ఫీల్డ్ తడిగా ఉండటంతో గ్రౌండ్ సిబ్బంది దానిని ప్రిపేర్ చేసేసరికి పది దాటింది. రాత్రి 10:25 గంటలకు గ్రౌండ్‌ను పరిశీలించిన అంపైర్లు.. ఏడు ఓవర్ల మ్యాచ్ నిర్వహించాలని చూసి టాస్ వేసినా వరుణుడు ఆ అవకాశమివ్వలేదు. సారథులిద్దరూ టాస్‌కు వచ్చి డ్రెస్సింగ్ రూమ్‌కు వెళ్లగానే మళ్లీ వర్షం కురవడంతో మ్యాచ్‌ను రద్దు చేస్తున్నట్టు అంపైర్లు ప్రకటించారు. దీంతో ఆఖరి లీగ్‌మ్యాచ్‌ను ఆస్వాదిద్దామనుకున్న 'ఈశాన్య రాష్ట్రాల' అభిమానులకు నిరాశే మిగిలింది. అంతేగాక ఈ ఫలితంతో రాజస్థాన్ పాయింట్ల పట్టికలో 17 పాయింట్లతో హైదరాబాద్‌తో సమానంగా నిలిచినా నెట్ రన్ రేట్ విషయంలో రాయల్స్ (o0.273) కంటే సన్‌రైజర్స్ (o0.414) మెరుగ్గా ఉండటంతో కమిన్స్ సేన రెండో స్థానానికి దూసుకెళ్లింది.



### ప్లేఆఫ్స్‌లో ఎవరితో ఎవరు?

గువహటి: కోల్‌కతా-రాజస్థాన్ మ్యాచ్ వర్షం కారణంగా రద్దవడం పాయింట్ల పట్టికలో శాంసన్ సేన మూడో స్థానంలో నిలిచింది. దీంతో ప్లేఆఫ్స్‌లో ఆ జట్టు బెంగళూరుతో ఎలిమినేటర్ మ్యాచ్ ఆడనుంది. పంజాబ్‌ను ఓడించిన హైదరాబాద్ రెండో స్థానంలో నిలవడంతో కోల్‌కతాతో తొలి క్వాలిఫయర్ ఆడుతుంది. ఒకవేళ ఈ మ్యాచ్‌లో ఓడినా ఫైనల్ చేరేందుకు ఎస్ఆర్‌హెచ్‌కు మరో అవకాశం ప్లేఆఫ్స్ షెడ్యూల్ పై విధంగా ఉంది.

# రైడర్స్‌పై సన్'రైజ్' అయితే ఫైనల్‌కు..

ఐపీఎల్ 17వ సీజన్‌లో 10 జట్లు హోరాహోరీగా తలపడగా.. మంచి ప్రదర్శన కనబరిచిన నాలుగు జట్లు ప్లేఆఫ్స్‌కు చేరుకున్నాయి. మంగళవారం అహ్మదాబాద్‌లో జరిగే క్వాలిఫయర్-1లో సన్‌రైజర్స్‌ను కోల్‌కతా నైట్‌రైడర్స్ ఢీకొంటుంది.

బుధవారం ఇదే వేదికలో జరిగే ఎలిమినేటర్‌లో రాజస్థాన్ రాయల్స్, బెంగళూరు అమీతుమీ తేల్చుకుంటాయి. శుక్రవారం క్వాలిఫయర్-2 (ఎలిమినేటర్ విజేత ఐ క్వాలిఫయర్-1లో ఓడిన జట్టు) జరుగుతుంది. ఆదివారం చెన్నైలో ఫైనల్ ఆడతారు. క్వాలిఫయర్-1లో తలపడే సన్‌రైజర్స్, కోల్‌కతా బలబలాలెంటో చుద్దాం.

గతేడాది పాయింట్ల పట్టికలో అట్టడుగున నిలిచిన హైదరాబాద్.. ఈ సీజన్‌లో కనీసం ప్లేఆఫ్స్‌కు వస్తే చాలని అభిమానులు భావించారు. కానీ, జట్టు నాయకత్వంతోపాటు మరికొన్ని మార్పులు చేయడంతో సన్‌రైజర్స్ దశ తిరిగింది.

సంచలన ప్రదర్శనతో బలమైన జట్లను ఓడించి పాయింట్స్ టేబుల్‌లో రెండో స్థానంలో నిలిచింది. ఐపీఎల్‌లో మొదటి రెండు అత్యధిక స్కోర్లు (287/3, 277/3) ఆరెంజ్ ఆర్మీ పేరిటే ఉన్నాయంటే మనోళ్ల విధ్వంసం ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు.

అభిషేక్ శర్మ సిక్సర్లతో ప్రత్యర్థి జట్లను షేక్ చేస్తుంటే.. ట్రావిస్ హెడ్ బౌండరీలు బాదుతూ దడ పుట్టిస్తున్నాడు. ఈ ద్వయం కోల్‌కతాపై చెలరేగితే ఆరెంజ్ ఆర్మీ మరోసారి ఫైనల్‌కు చేరడం ఖాయం.

మిడిల్ ఆర్డర్‌లో నితీశ్‌రెడ్డి ఆల్‌రౌండ్ పెర్ఫామెన్స్‌తో అదరగొడుతుంటే హెన్రిచ్ క్లాసెన్ సిక్సర్ల వర్షం కురిపిస్తున్నాడు. అబ్దుల్ సమద్ కూడా తనవంతు పాత్ర పోషిస్తున్నాడు. మిగిలిన మ్యాచ్‌ల్లోనూ వీరు ఇదే ఊపును కొనసాగిస్తే సన్‌రైజర్స్‌కు తిరుగుండదు.

పేసర్లు భువనేశ్వర్, నటరాజన్ వికెట్లు పడగొడుతూనే కట్టుదిట్టంగా బౌలింగ్ చేస్తున్నారు. ఆరంభంలో బంతితో ప్రభావం చూపలేకపోయిన కమిన్స్ కీలక సమయంలో ప్రత్యర్థి జట్టు ఆటగాళ్ల దూకుడుకు కళ్లెం వేస్తున్నాడు. కోల్‌కతాతో పోలిస్తే హైదరాబాద్‌కు నమ్మకమైన స్పిన్నర్లు లేకపోవడం మైనస్‌గా మారింది.





పెద్దగా అంచనాలు లేకుండా సీజన్‌ను ఆరంభించిన కోల్‌కతా 9 విజయాలతో పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచింది. ఓపెనర్లు సునీల్ నరైన్, ఫిల్ సాల్ట్ ఆ జట్టుకు ప్రధాన బలం.

విధ్వంసకర ఆటతీరుతో మెరుపు ఆరంభాలిచ్చే నరైన్, ఫిల్ సాల్ట్‌లను ఇన్నింగ్స్ ప్రారంభంలోనే ఔట్ చేస్తే మ్యాచ్‌లో సగం విజయం సాధించినట్లే.

శ్రేయస్ అయ్యర్, వెంకటేశ్ అయ్యర్ పెద్దగా ఫామ్‌లో లేరు. మ్యాచ్‌ను ఏ క్షణంలోనైనా మలుపుతిప్పే సత్తా ఉన్న రింకు సింగ్, ఆండ్రి రస్సెల్‌ను కట్టడి చేయడానికి సన్‌రైజర్స్ ప్రత్యేక వ్యూహాలను సిద్ధం చేయాల్సిందే. హర్షిత్ రాణా, వరుణ్ చక్రవర్తి, సునీల్ నరైన్ కీలక సమయాల్లో వికెట్లు పడగొడుతూ కోల్‌కతా విజయాల్లో కీలకపాత్ర పోషించారు. వీరి బౌలింగ్‌లో హైదరాబాద్ బ్యాటర్లు రిస్కి షాట్లు ఆడకపోవడం ఉత్తమం. ఐపీఎల్ చరిత్రలో కోల్‌కతా, హైదరాబాద్ జట్లు 26 సార్లు తలపడ్డాయి. ఇందులో కేకేఆర్ ఏకంగా 17 మ్యాచ్‌లు గెలిచి ఆధిపత్యం చెలాయించింది. సన్‌రైజర్స్ ఏడు మ్యాచ్‌ల్లో నెగ్గింది. ఈ సీజన్‌లో కోల్‌కతాతో జరిగిన మ్యాచ్‌లోనూ హైదరాబాద్ ఓటమి పాలైంది.

మంచి పేస్, బౌన్స్ ఉండే అహ్మదాబాద్ పిచ్ ఇటు బ్యాటర్లకు, అటు బౌలర్లకు అనుకూలిస్తుంది. కాబట్టి, భారీ స్కోర్లు నమోదు కాకపోవచ్చు. తొలుత బ్యాటింగ్ చేసే జట్టుకు విజయావకాశాలు ఎక్కువ.

# చాంపియన్స్ సాత్విక్ జోడీ

### - ఫైనల్లో చైనా జోడీపై ఘన విజయం
### - థాయ్‌లాండ్ ఓపెన్ సూపర్ 500



బ్యాంకాక్ (థాయ్‌లాండ్): ఇటీవల వరుస టోర్నమెంట్లలో అంచనాలు అందుకోవటంలో నిరాశపరిచిన భారత బ్యాడ్మింటన్ డబుల్స్ స్టార్స్ సాత్విక్‌సాయిరాజ్ రాంకిరెడ్డి, చిరాగ్ శెట్టి.. థాయ్‌లాండ్ ఓపెన్‌లో మెప్పించారు. టాప్ సీడ్‌గా బరిలోకి దిగిన భారత షట్లర్లు పురుషుల డబుల్స్ విభాగంలో చాంపియన్స్‌గా నిలిచారు. ఆదివారం జరిగిన టైటిల్ పోరులో అన్‌సీడెడ్ చైనా షట్లర్లు చెన్ బో యాంగ్, లి యులపై 21-15, 21-15తో వరుస గేముల్లో మెరుపు విజయం సాధించారు. 46 నిమిషాల్లో ముగిసిన టైటిల్ పోరులో చైనా షట్లర్లను చిత్తు చేశారు. తొలి గేమ్‌లో సాత్విక్, చిరాగ్‌లకు చైనా షట్లర్లు గట్టి పోటీ ఇచ్చారు. కానీ అది ప్రథమార్థం వరకే పరిమితం అయ్యింది. 7-10తో వెనుకంజ వేసిన మనోళ్లు విరామ సమయానికి 10-11తో నిలిచారు. ద్వితీయార్థంలో సాత్విక్ సక్సెస్‌ఫుల్ రివ్యూతో 12-11తో ముందంజ వేసి అక్కడ్నుంచి వెనక్కి తగ్గలేదు. వరుస పాయింట్లతో 21-15తో తొలి గేమ్‌ను సొంతం చేసుకున్నారు. ఇక రెండో గేమ్‌లో సాత్విక్, చిరాగ్‌లు టాప్ క్లాస్ గేమ్ చూపించారు. విరామ సమయానికి ఐదు పాయింట్ల ఆధిక్యం సాధించారు. కానీ చిరాగ్ శెట్టి లయ తప్పటంతో 15-14తో చైనా షట్లర్లు రేసులోకి వచ్చారు. ఇక్కడ సాత్విక్ సాయిరాజ్ వరుస స్మాష్‌లతో చెలరేగాడు. సాత్విక్ స్మాష్‌లకు చిన్నబోయిన చైనా షట్లర్లు 21-15తో టాప్ సీడ్స్ ముందు తలొంచారు. వరుస గేముల్లో ఫైనల్లో విజయం సాధించిన వరల్డ్ నం.3 జోడీ థాయ్‌లాండ్ ఓపెన్ విజేతగా అవతరించింది. మహిళల సింగిల్స్‌లో సుపనిద (థారులాండ్), మెన్స్ సింగిల్స్‌లో లీ జి జియ (మలేషియా) విజేతలుగా నిలిచారు.

2019లో తొలిసారి థాయ్‌లాండ్ ఓపెన్ విజయం సాధించిన సాత్విక్, చిరాగ్ జోడీ.. తొలి బిడబ్ల్యూఎఫ్ సూపర్ 500 టైటిల్ సొంతం చేసుకున్నారు. ఐదేండ్ల కిందట థారులాండ్ ఓపెన్ విజయం సాత్విక్, చిరాగ్ జోడీకి కలిసొచ్చింది. ఆ తర్వాత వరుసగా అద్వితీయ విజయాలతో వరల్డ్ నం.1గా ఎదిగారు. ఇప్పుడు 2024 పారిస్ ఒలింపిక్స్ ముంగిట థాయ్‌లాండ్ ఓపెన్‌లో చాంపియన్స్‌గా నిలిచిన సాత్విక్, చిరాగ్‌లు ఇదీ రాబోయే వరుస విజయ జైత్రయాత్రకు సంకేతంగా భావిస్తున్నట్టు సాత్విక్, చిరాగ్‌లు విజయానంతరం తెలిపారు. 'థాయ్‌లాండ్ ఓపెన్ విజయం మాకు ప్రత్యేకం. ఇక్కడే మేము తొలి సూపర్ 500 టైటిల్ సాధించాం. ఆ తర్వాత వరుసగా టైటిళ్లు గెల్చుకున్నాం. ఇప్పుడూ అదే పునరావృతం అవుతుందని ఆశిస్తున్నాం' అని సాత్విక్ అన్నాడు. థాయ్‌లాండ్ ఓపెన్ విజయంతో సాత్విక్ జోడీ 9200 ర్యాంకింగ్స్ పాయింట్లతో పాటు సుమారు రూ.27.63 లక్షల నగదు బహుమతి సైతం అందుకున్నారు.

# ఐపీఎల్ నుంచి ఎంఎస్ ధోనీ రిటైర్మెంట్‌పై బిగ్ అప్‌డేట్!

టీమిండియా మాజీ దిగ్గజం ఎంఎస్ ధోనీ ఐపీఎల్ నుంచి నిష్క్రమించినట్టేనా?. ఐపీఎల్ కెరియర్‌కు ముగింపు పలకనున్నాడా?. వచ్చే ఏడాది ఐపీఎల్ సీజన్‌కు దూరమవనున్నాడా?. ఆర్సీబీ చేతిలో ఓటమితో చెన్నై సూపర్ కింగ్స్ ప్లే ఆఫ్ అవకాశం కోల్పోయిన తర్వాత క్రికెటర్ వర్గాలు, అభిమానుల్లో వ్యక్తమవుతున్న సందేహాలివి. అయితే ధోనీ రిటైర్మెంట్‌పై రకరకాల ఊహాగానాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో చెన్నై సూపర్ కింగ్స్ వర్గాల నుంచి కీలక అప్‌డేట్ వచ్చింది."ఐపీఎల్ నుంచి వైదొలగుతున్నట్లు సీఎస్కే జట్టులో ధోనీ ఎవరికీ చెప్పలేదు. రిటైర్మెంట్‌పై తుది నిర్ణయం తీసుకునే ముందు కొన్ని నెలలపాటు వేచి చూస్తానని మేనేజ్‌మెంట్‌కు ధోనీ చెప్పాడు.వికెట్ల మధ్య పరిగెత్తడంలో ధోనీకి ఎలాంటి ఇబ్బంది లేదు. ఇదే అతడికి సానుకూల అంశం. ధోనీ ఇచ్చే సమాచారం కోసం వేచిచూస్తాం. అతడు ఎప్పుడూ జట్టు ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుంటాడు. ఏం జరుగుతుందో వేచిచూద్దాం" అని ఓ జాతీయ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో సీఎస్కే అధికారి పేర్కొన్నారు. కాగా శనివారం రాత్రి జరిగిన మ్యాచ్‌లో ఆర్సీబీ చేతిలో ఓటమితో సీఎస్కే ప్లే ఆఫ్స్ అవకాశాన్ని కోల్పోయింది. దీంతో ఎంఎస్ ధోనీ చెన్నై నుంచి రాంచీ వెళ్లిపోయాడు. దీంతో ఇకపై ఐపీఎల్‌లో ధోనీ ఆటను చూడలేమంటూ మీడియాతో పాటు సోషల్ మీడియాలో చర్చ జరుగుతోన్న విషయం తెలిసిందే.




Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**